# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

*A Literary Magazine*
*from The Telugu Fine Arts Society, Inc.*




[redacted]

[redacted]

[redacted]

Bulk Rate
US Post[redacted]

Address Correction Requested

**February 1997**


ABSON
IMPORTS, INC.
1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
Tel: (908) 205-1515; Fax: (908) 205-1516
email: absil@aol.com
On other days by appointment only
నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం
We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and
TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES
On Other Days By Appointment Only
abson imports
1628 Oaktree Rd
wood ave
Exit 131 Garden State Pkwy.
SOUTH
HWY 27

**From The President ...** **February 1997**

**Dear Members/Guests:**

**I am happy to inform you that my pleas to our second generation are paying off. Our youngsters plan to organize a Spring Festival on April 5, 1997 at Franklin High School, Somerset. The program will start at 5:00 PM with dinner, followed by cultural activities; and will conclude around 10:00 PM. With the help of patrons, the program and dinner will be *free*. I request all of you to come in large numbers and encourage our youngsters.**

**Rama K. Jonnada**
**President, TFAS**

---

## పూజాసుమం

నీవులేని చోటులేదీ జగతియందు
నీపూజకొఱకనుచు కోయబోదు
నీ పూలనెన్నో! నిన్నె
నీకేలాగు నర్పించగల్గుదు
నీ మూఢమతిని మన్నించరాదే!

(శ్రీమతి వడ్లమాని శ్యామల
26 జనవరి 1926 – 16 సెప్టెంబరు 1995)
గారి స్మృతిచిహ్నంగా ఈ పూజాసుమాన్ని
భగవాన్ శ్రీ సత్యసాయిబాబాకు
అర్పిస్తున్నాను.........)

—ఇందిర
Suffern, NY

సుగుణాకరరావు నీలమేఘం కంపెనీలో జాబ్‌కి అప్లయి చేశాడు. ఇంటర్వ్యూకి పిలుపు వచ్చింది. వచ్చిన అభ్యర్థులు అయిదుగురే వున్నారు - తను మూడోవాడు. లోనికి రమ్మనమని మేనేజరుగారి పిలుపు.

'మిస్టర్ రావ్, నీవు వెనక ఎక్కడైనా పని చేశావా?'

'చేశానండి.'

'ఎక్కడ?'

రామశర్మా బ్రదర్స్‌లో పద్దెనిమిది నెలలు.'

ఆ మేనేజరు ఈ మేనేజరుకి తెలుసు గనక వెంటనే ఫోను చేసి వాకబు చేశాడు.

'సుగుణాకరరావు మీ కంపెనీలో పని చేశాడట?'

'అవును'

'ఎంతకాలం?'

'పది గంటలు'

'పద్దెనిమిది నెలలు అని చెబుతున్నాడే?'

'జీతం పుచ్చుకున్నది పద్దెనిమిది నెలలు. కానీ, పని చేసినది పది గంటలే' - అన్నాడు రామశర్మా బ్రదర్స్ మేనేజరు.

—యల్ జ్యోతిర్మయి
హైదరాబాదు-7

ఒక హాలీవుడ్ ఫిలిమ్ తార డాక్టరు వద్దకు వెళ్లి తన దుస్థితి, దిగులూ చెప్పుకొంది. డాక్టరుగారామెని నిదానంగా పరిశీలించి, 'మేడమ్, మార్పు కావాలి' - అన్నాడు.

'మార్పా, సార్?' అన్నది ఆమె ఆశ్చర్యంగా.

'అవును, మీ డిప్రెషన్స్ అన్నీ మార్పువల్ల సర్దుకుంటాయి'.

'ఏమి మార్పో అర్థం కావటంలేదు. గత రెండేళ్లలో యిద్దరు భర్తలని, మూడు కార్లని మార్చాను. నాలుగు దొంగతనాలు జరిగాయి. అయిదుగురు బట్లర్లు మారారు. మూడు యిళ్లు మార్చాను. ఇంకా మార్పా?' - అని నటీమణి ప్రశ్న.

—యస్ మాధవరావు
కాకినాడ-3

పరమేశం, యింటి వోనరుకి కంప్లయింట్ చేశాడు.

'రాత్రంతా నిద్దరలేదు, సార్. ఒక్క అరగంట కూడా నిద్రపోలేకపోయాను.'

'ఏమయింది?'.

'రెండు పిల్లులు ఒకటే పోరాటం.'

'అంతేకద - పిల్లులు గాక పులులు వస్తాయిటయ్యా, నువ్విచ్చే నూట ఏభైకి.'

—కె రామారావు
చిత్తూరు-2

ఇంట్లో ఉప్పు పప్పు వున్నా లేకపోయినా, నూతన వధువు కొన్నాళ్ల పాటు వాటిని మరిపింప జేస్తుంది.

—థామస్ హార్డీ

**TFAS Home Page URL address: http://shell.idt.net/~jonnada1**


Tel:(212) 888-3900
Fax: (212) 888-4783

**SVR SECURITIES, INC.**
**155 E. 55TH STREET..SUITE 4K**
**NEW YORK, NY 10022**
Member NASD/SIPC

**(800) 469-5592**

Vaikunta Murty Gulivindala
*President*

*SVR* is successful brokerage house offering a wide range of investment choices. Our investment philosophy consists of capital preservation, growth, personalized service and client satisfaction.

SVR

*Investment Choices*

*STOCKS & BONDS
*Treasuries & Options
*IRA and Pension Plans
*Mutual Funds
*Zero Coupon Bonds & CD's

*Accounts Insured up to $50 million*

*Clearing Agent*
*Pershing/DLJ Secutities*

*Traders and Broker Inquiries welcome!*

# తెలుగు జ్యోతి

**********************************

సంపుటి:14 ఫిబ్రవరి 1997 సంచిక:2

**********************************

**THE TELUGU FINE ARTS SOCIETY, INC.**

(A TAX EXEMPT AND NOT FOR PROFIT CORPORATION)
**450 Westend Ave. # 60, North Plainfield, NJ 07060**

తెలుగు కళా సమితి



**Board of Trustees 1996 & 1997**

*President*
Dr. Rama K. Jonnada
77 Hillcrest Av.
Morristown, NJ 07960
P: (201) 267-1764
F: (201) 455-0874
e-mail: jonnada1
@chelsea.ios.com

*Secretary*
Mr. Raghav Ponnaluri
450 West End Av. # 60
No. Plainfield, NJ 07060
P: (908) 754-2063

*Treasurer*
Mr. Seshu Tatikola
P : (908) 238-1681
F: (908) 613-8842

**Committees**

*Special Programs*
Dr. D. Srinivasa Rao
P: 914-838-0840
e-mail: dsr@vnet.ibm.com

*Membership Services & Community Affairs*
Mr. Satyanarayana Jasti
P: 516-294-8424

*Telugu Jyothi Publshing*
Mr. Diwakar Peri
(908) 346-1794

**Editor, Telugu Jyothi**
Dr. Kidambi Raghunath
1 Woodlake Drive
Piscataway, NJ 08854
P: (908)-463-0876
F: (908)-463-1221
e.mail: Kidambi1@aol.com

**Associate Editor**
Dr. Murty Bhavaraju
1061 Vail Road
Parsippany, NJ 07054
P: (201) 334-4586
F: (201) 334-9086


## మామాట

జనవరినెల ఎంతతొందరగా వచ్చిందో అంత తొందరగా వెళ్ళిపోయింది. ఒక్కొక్కరోజు గడుస్తున్నకొద్దీ ఆయుర్దాయంలో ఒక్కొక్క రోజు తరిగిపోతుంది. భవిష్యత్తు ఎలా ఉంటుందనే ఆలోచన, అందుకోసం ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాలనే తపన అందరిలోనూ ఉంటుంది. అమెరికాలో ఉండిపోదామా, మనదేశం వెళ్ళిపోదామా అనే ఆలోచనలూ సహజమే. కానీ, పిల్లలందరూ ఇక్కడే వుంటే మనదేశం వెళ్ళి ఏంచేయుగలం! ఆరోగ్యం, దేహంలో బలం ఉన్నన్ని రోజులు పరవాలేదుకానీ, ఆ తరువాతి పరిస్థితిని గురించే ఆలోచించాలి. తమకనుగుణంగా వ్యాపకాలుండే వారందరూ ఒక్కచోట నివాసాలు ఏర్పరచుకుంటే పరస్పరం సహాయం చేసుకోవడానికి వీలుగా ఉంటుంది. అయితే ఎవరో ఒకరు ముందంజ వేసి తగిన ప్రణాళికలను రూపొందించాలి. ఆ నివాసాలు ఆర్థికంగా వృద్ధిపొందాలని కాకుండా తామున్నంతవరకు నివాసయోగ్యంగా ఉంటే చాలనుకుంటే నిర్ణయాలు తీసుకోవడం సులభం. తెలుగు జ్యోతిద్వారా మీ అభిప్రాయాలు తెలుపుతారుగా. 50 మందికి సమ్మతొతే ఒక నిర్దుష్టమైన ప్రణాళికను రూపొందించవచ్చును.

జూలైనెలలో ఆనహైమ్‌లో జరుగనున్న తానా సమ్మేళన సంరంభాలు చురుకుగా సాగుతున్నాయి. ఆ సందర్భంలో వెలువడనున్న ప్రత్యేకసంచికకు రచనలను మార్చిలోపల పంపవలసిందిగా ముఖ్యసంపాదకులు శ్రీ చందూరి మురళిగారు 909-625-5810 తెలియజేస్తున్నారు.

ఏప్రిల్ 5న ఉగాది సంరంభాలు జరుగనున్నాయి. ఈ సంవత్సరం ప్రవేశరుసుము లేదు. అయితే ముందుగా తెలియజేస్తే విందు ఏర్పాటు అందరకూ సరిపోయేవిధంగా చేయవచ్చును. మీ స్నేహితులను, తెలిసినవాళ్ళను పిలుచుకరండి. ముఖ్యంగాయువతరం వాళ్ళకు మన సమితి కార్యకలాపాలు తెలియాలి. తెలియజెప్పాలి. న్యూజెర్సీలో సుమారు రెండువేల తెలుగు కుటుంబాలుంటాయని అంచనా. అందులో కనీసం సగభాగం మన సమితి సభ్యులౌతే కార్యక్రమాలను, ఇతర సౌకర్యాలను ఏర్పాటుచేయవచ్చును. ప్రతి సభ్యుడు ఇంకొకరిని సభ్యులుగా చేర్పించుతే మన సమితి, మన జ్యోతులు కలకాలం వెలుగుతాయి.

ఇప్పటికింతేమరి..ఇట్లు తమనేస్తం..........కి.ర.

## విషయసూచిక


| | |
|---|---|
| 1. From the President......... | 3 |
| 2. మామాట.................... | 4 |
| 3. హైదరాబాదులేఖ......ముదిగొండ శివప్రసాద్..... | 7 |
| 4. మాయింటి కథ...కథ....జననీ కృష్ణ........... | 8,9 |
| 5. మెఱపులు....వేమూరి వేంకటరామనాథము.... | 10,11 |
| 6. Tax Guide....Vijay Gavini.... | 14,15 |
| 7. World Telugu Conference... PV Rao | 17 |
| 10. చైతన్య ప్రవంతి...కథ..సన్నపరెడ్డి కృష్ణారెడ్డి .... | 18-21 |
| 11. వర్ధిల్లు మహాకవీ వర్ధిల్లు....ఒగేటి ఇందిరాదేవి... | 22,23 |
| 12. చీకట్లో....గేయం...వి. సుధాకర్.... | 23 |
| 13. మాపాప....గేయం......ముప్పిడి అరుణ..... | 23 |
| 14. మెహరూ....గేయం.....మంత్రవాది శ్రీరామమూర్తి.... | 23 |
| 15. ఇరవై శతాబ్దపు కవులు...కల్లూరి శ్యామల ........ | 24,25 |
| 16. తలవంపుల అనే సిగ్గుకథ......పెయ్యేటి రాజ్యలక్ష్మి..... | 26 |
| 17. వాహిని.....వ్యాసం.... దూసి ధర్మారావు....... | 27 |
| 18. ఆపద్బాంధవుడు...కథ.....మాధవ్..... | 29-31 |
| 19. ప్రెటీగుడ్.....గేయం... శ్రీనివాస్...... | 33 |
| 20 Application Form............ | 34 |
| 21. Matrimonials....... | 35 |
| 22. My Brother...Poem......Bulusu Lakshman..... | 35 |
| 23. సున్న విలువ....గేయం..ముద్దూరు లక్ష్మీనరసింహారావు .. | 37 |
| 24. ప్రేమసందేశం........గేయం.... సుప్రభ.... | 37 |


ముఖచిత్రం: చెలి సందేశం

చిత్రకారుడు- ఐ.జె. సన్యాసిరావు
Arasavilli, AP

EDITORIAL COMMITEE: We are in the process of reorganizing this committee. A new committee will come into existence in February, 1997.

+++++++++++++++++++++++++++++++++++++++++++++


ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.


**********************************************


The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.


=====================================


We acknowledge with thanks Mr. Thotakura Raghu, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines.........TFAS & TJ Committees.


=====================================

## The Telugu Fine Arts Society

presents

## Eswara Ugadi - Spring Festival

Saturday, April 5, 1997, 5.00 PM

at Franklin High School, Hamilton St.

Somerset, NJ 08873

**Program:**

*5.00 - 6.30 PM*: Dinner

*6.30 - 9.30 PM* Short Skits, Dances, Music, Fancy Dress Competition for All Ages (Modern, Mythological, Contemporary or any other relevant characters)

## తెలుగు కళా సమితి

సమర్పించు

## ఈశ్వర ఉగాది – వసంతోత్సవము

శనివారం, ఏప్రిల్ 5, 1997, సా. 5.30 గంటలకు

ఫ్రాంక్లిన్ ఉన్నత పాఠశాల, హామిల్టన్ వీధి,

సమర్‌సెట్, న్యూజెర్సీ 08873

కార్యక్రమం –

*5.00 – 6.30* వరకు విందు

**6.30 - 9.30** వరకు చిన్న ప్రహసనాలు, నృత్యములు, సంగీతం, విచిత్రవేషధారణ పోటీ – అన్ని వయస్సులవాళ్ళకు, నవీన, పౌరాణిక, సమకాలీన లేక మరే యితర సంప్రదాయతకనుగుణమైన పాత్రలు.

***Admission & Dinner Free for All*** ప్రవేశము, విందు భోజనము ఉచితము.

Those who want to participate in the fancy dress competition and also attend the function,please call the follwoing persons:

విచిత్రవేషధారణ పోటీలలో పాల్గొనదలచినవారు, కార్యక్రమానికి హాజర వదలచినవారు ఈ క్రిందివారిని సంప్రదించండి.

**Rao (718) 886-4647; Jonnada (201) 264-1674; Devarakonda (914) 838-0840; Raghav (908) 754-2063; Tatikola (908) 238-1681; Anand (914) 937-3072. Full Details of the program will be mailed shortly.**

## Sangeeta Murthytraya Dinotsavam

## సంగీత మూర్తిత్రయ దినోత్సవము

### On Saturday, April 19, 1997 at 9.00 AM

### Sampson G. Smith Middle School, Hamilton St., Somerset, NJ

For information: Prabha (908) 463-0876, Bharathi (201) 334-4586, Jyothi (718) 886-4647; Madhavi (908) 264-7422; Nirmala (908) 302-1063; Savithri (201) 267-1764; Lakshmi (908) 390-9123; Usha (908) 205-9648


# MEL'S AUTO REPAIR

**(NORIN GAS STATION)**

*Affordable Prices, Quality Work & Guaranteed*

157 English Town Road, Old Bridge, NJ

**723-0095**

ASK FOR ANJAN OR JOHN

- Fuel Injection, diagnostics, head gaskets & motor work
- Tires - Pirelli, Cooper, General at wholesale prices
- Preventive maintenance on all vehicles foreign and domestic. 15K, 30K, 60K, at discount prices

**20% OFF**
Timing Belts Or Muffler/Exhaust Installation Or Shocks/Struts Installation
20% Off Discount Cannot Be Used In Conjunction With Other Services Shown
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

***OIL CHANGE FILTER & LUBE**
Up To 5 Qts. 10W30 Oil
Only $12.95*
*On Most Cars
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BRAKE SPECIAL FOR LIMITED TIME**
Two Wheel Disc/Drum Brakes*
$45.00*
Install new pads or shoes, inspect calipers and master cylinder, check lines, hoses, resurface drums or rotors. Warrantied up to two years or 24,000 miles. *Semi metallic pads extra, hub type rotors and rear disc extra.
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

**BASIC TUNE-UP**
4 Cyl.
Only $29.95
6 & 8 Cyl Slightly Higher
Not Valid With Any Other Offer
With Val-Pak Coupon Only
Expires 5/31/97

# When you journey home, discover the India you've never seen.

India beckons you home with the promise of reunions and remembered places. It is a chance to visit the scenes of stories passed down through the generations. And trace the steps of your forefathers through the ancient monuments and temples of your heritage.

India takes you on an adventure through history and tradition, culture and custom. A journey that reaches from the heights of the Himalayas to the beaches of Goa. From modern Bombay to the sands of Rajasthan. A journey from past to present that enriches your future.




**india**

**Experience the adventure**

☐ **Yes! Please send me information on the India I've never seen before.**

Name ______________________

Address ______________________

City ____________ State ______ Zip ______

Mail to: Government of India Tourist Office
30 Rockefeller Plaza, 15 North Mezzanine
Dept. MH, New York, NY 10112

Or call: New York 212-586-4901
Los Angeles 213-380-8855

# హైదరాబాదు లేఖ–ఫిబ్రవరి 1997

తుఫాను బాధితులకు సేకరించిన బియ్యంబస్తాలు రాజకీయ నాయకులు స్వాహా చేస్తున్నారు. రాజకీయంగా పి.వి.యుగం దాదాపు ముగిసినట్లే. మధ్యంతర ఎన్నికలకు అంతా ఎదురుచూస్తున్నారు. ఈ ఉత్తరం మీరు చదివేనాటికి పంజాబురాష్ట్ర ఎన్నికల ఫలితాలు తెలిసేవుంటాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి "జన్మభూమి" పేరుతో కొత్త శ్రమదాన కార్యక్రమం ప్రారంభించారు. హైదరాబాదులో జరిగిన తెలుగు ఫెడరేషన్ సభలపై వివిధ పత్రికలలో వ్యాఖ్యానాలు వచ్చాయి. "ఇవి తెలుగు వాని సభలుకావు–తెలుగు వాణి సభలు కావు–తెలుగు వాణి–జ్య సభలు" అని ఒక తెలుగు దినపత్రిక వ్రాసింది.

చారిత్రకనవల–శతాబ్ది ఉత్సవాలు రాష్ట్రంలో అనేకచోట్ల జరుపుతున్నారు. 97వ సంవత్సరమంతా ఈ ఉత్సవాలు జరుగుతాయి. ప్రముఖనర్తకి సుమతీ కౌశల్‌కు ఘనసన్మానం జరిగింది. జాలీఫ్రెండ్స్ సంస్థవారు ప్రముఖ చలనచిత్రనటి సౌందర్యను సత్కరించారు. అభినందన సాంస్కృతిక సంస్థవారు శ్రీ వల్లీ రాధిక రచించిన "తీరం చేరని నావ" గ్రంథం ఆవిష్కరించారు. తిరుపతిలో జరిగిన సభలో అప్పాజోస్యుల–విష్ణుభట్ల ఫౌండేషన్ వారు శ్రీ మహీధర రామమోహనరావుకు లైఫ్‌టైమ్ ఎఛీవ్‌మెంట్ ఎవార్డు ప్రదానంచేశారు. ప్రముఖ రచయిత శ్రీ వేమూరి వేంకట రామనాథం గారు అధ్యక్షులుగా శ్రీమతి చంద్రావతి ఛారిటబుల్ ట్రస్టు సేవాభావంతో ప్రారంభింపబడింది. జనవరిలో తెలుగు విశ్వవిద్యాలయంలో వీరు సాహిత్యభాషాసదస్సులు నిర్వహించారు. ఎందరో కవిపండితులు అందులో పాల్గొన్నారు. సంవత్సరానికొకసారి జరిగే హైదాబాదు పారిశ్రామిక ప్రదర్శన 40 రోజులు వైభవంగా సాగింది. కూచిపూడినృత్యాలు, కవిసమ్మేళనాలు, భువనవిజయం వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. నటి జమున కుమార్తె స్రవంతి నాయికగా "డాక్టర్ మమత" అనే 13 భాగాల టి.వి. సీరియల్ ఇటీవల బాగా ప్రజాదరణ పొందింది. నేతాజీ శతజయంతి దేశమంతా జరుపుకుంటున్నారు.

రాష్ట్రంలో జరిగిన ఒక విమానప్రమాదంలో తొలి మహిళాపైలెట్‌తో సహా 21 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రముఖ రంగస్థలనటుడు రేబాల రమణ, బొంబాయిలోని ప్రముఖ కార్మిక నాయకుడు దత్తా సామంత్ దుర్మరణం చెందారు.

మాజీ భారతప్రధాని పి.వి. మొన్న హైదరాబాదు వస్తే విమానాశ్రయంలో స్వాగతం పలికేందుకు ఇద్దరో ముగ్గురో నాయకులు వెళ్ళారు. "పదవీ మహాత్మ్యం" అలాంటిది!!

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక బెల్గాంలో తన పద్దెనిమిదవ ఎడిషన్ ప్రారంభించింది. తుఫానులు, అతివృష్టి–అనంతరం నగరాలలో మళ్ళీ విద్యుత్‌కోత మొదలైంది. చారిత్రకనవల శతాబ్ది ఉత్సవాల సందర్భంగా జరిగిన సెమినార్‌లో ప్రముఖ చరిత్ర పరిశోధకుడు బి.ఎన్. శాస్త్రిగారు, అనేక సాంస్కృతిక సంస్థల పక్షాన సన్మానింపబడ్డారు. ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్‌కు "చారిత్రక నవలా సార్వభౌమ" బిరుదు ప్రదానంచేశారు. పి.ఎస్.ఆర్. కళామందిరం వారు మూడురోజులు పౌరాణిక నాటకసప్తాహం జరిపారు. తులాభారం, రాయబారం మొదలైన నాటకాలు అయ్యదేవర పురుషోత్తమరావు బృందం ప్రదర్శించారు. ఎన్.టి.ఆర్. వర్ధంతి చాలా నిరాడంబరంగా జరిగింది. రాష్ట్రప్రభుత్వం పక్షాన సాంస్కృతిక వ్యవహారాలశాఖ "కాకతీయ వైభవం" ఉత్సవాలకు రూపకల్పన చేసింది. వివరాలు వచ్చేనెల వ్రాస్తాను. ఈనెల జరిగిన ప్రముఖ విశేషం డేవిడ్ ఫ్రాలర్ హైదరాబాదులో "ప్రజ్ఞాభారతి" సంస్థ కార్యక్రమంలో మాట్లాడుతూ "హిందూధర్మం" సర్వోత్తమమైనదనీ సర్వధర్మ సమభావన హిందువులకు మాత్రమే ఉన్నదనీ ప్రవచించారు. అంతేకాదు, ఆయన తనపేరును వామదేవ శాస్త్రి గా మార్చుకున్నారు. వచ్చేనెల కలుద్దాం. అందాకా సెలవు. ప్రేమతో


**మీ ప్రొఫెసర్ ముదిగొండ శివప్రసాద్,**

2-2-647/132 బి., సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, హైదరాబాదు–500013.



**NU DESIGNS**

**Where Creativity Blooms!**

**Parsippany, NJ**

**Professional Decorating Service for Weddings, Parties & Special Occasions**

- *Wedding Mantapams
- *Distinctive Arches & Props
- *New Innovative Fresh Floral Design
- *Unique Hall & Stage Decorations
- *Custom Silk Floral Designs
- *Balloon Arches and Centerpieces
- *Customized Gifts

**Specialized Decorations & Favors for: Sweet 16, Anniversaries, Bridal & Baby Showers**

***Unbeatable Wedding & Reception Packages Available***

Experienced decorator and designer to guide you in making your special event really SPECIAL!

Call Malini Chandrasekhar **(201) 884-0885**



# మాయింటి కథ

– జననీ కృష్ణ, Holmdel, N.J.

"శ్రీ వైకుంఠ విరక్తాయ స్వామి పుష్కరిణీ తటే
రమయా రమమాణాయ వేంకటేశాయ మంగళం"

క్రింద పూజగదిలోంచి సన్నగా సుప్రభాతం వినిపిస్తోంది. మెలకువవచ్చి కళ్ళు తెరిచాను బద్ధకంగా. గడియారం 6:45 చూపుతోంది. అంటే మావారు లేవడం, స్నానంచేసి పూజగదిచేరడం జరిగాయన్నమాట.

అలమేలుమంగకు మోజుతీరలేదేమోనన్న సంకోచమన్నా లేకుండా, స్వామిని 6 గంటలకే నిద్రలేపి, సాక్షాత్తూ ఆదిలక్ష్మి అధరామృతానికి అలవాటుపడిన అవతారపురుషుని చెవులుపిండి, ఆరోగ్యసూత్రాలు వల్లిస్తూ అరగ్లాసు వన్ పర్సెంట్ పాలు త్రాగించివుంటారు.

వారాంతరపు బడలిక. కనీసం 7:30 వరకైనా పడుకోనివ్వరు. ఇలాగ చప్పుళ్ళతో నిద్రాభంగం చేస్తుంటారు. తనకెలాగూ నిద్రపట్టదు. కోడిలాగ 5 గంటలకల్లా లేస్తారు. నేను సుఖంగా నిద్రపోతూంటే చూడలేరుకదా!

మెట్లమీద అడుగులచప్పుడు–కళ్ళుమూసుకున్నాను. "ఈరోజన్నా త్వరగా నిద్రలేవకూడదూ! ఇంటికి చుట్టాలొస్తున్నారంటే ఎలా నిద్రపడుతుంది? ఏదో సాధించేదానిలాగా అన్నింటికీ ముందంజవేసి ప్రామిస్‌లు చేస్తావు. ఆఖరిక్షణంవరకూ ఏదీ పూర్తిచేయవు. పదిమందిలో మాటపోతుందేమోనని నాభయం. వెధవనిద్ర! ఇంటికి శాపంలాగ యీ కుంభకర్ణుడు పట్టుకున్నాడు కదా!" మావారి సణుగుడు ప్రాంభమైంది.

"మహాప్రభో–ఆపండి దండకం. నిద్రలేచేవున్నాను. మీరు పూర్వజన్మలో "డ్రిల్ మాస్టారు" అయివుంటారు. ఇంతకూ సుప్రభాతం నాకా, దేముడికా? రెండురాత్రులుగా నిద్రలేదు–వళ్ళంతా పులిసిపోయింది. ఇపుడన్నా కాస్త రెస్ట్ తీసుకోకుంటే సాయంత్రానికల్లా లేవలేక పడిపోతాను."

"వెధవజవాబు చెప్పకు. మండిపోతుంది. ఆ బుద్ధి నీకు ముందేవుండాలి. నిద్రలేకుంటే పనిచేయలేని దానివి ఈ వ్యాపకాలు మానేయాలి. అర్ధరాత్రి దాటేవరకూ ఆ సినిమా ఎందుకూ చూడటం. ఈరోజు సాహిత్యగోష్ఠి ఉందని తెలుసుగా. ముందుగా నిద్రపోకూడదూ. వేకువనేలేచి పనులు చేసుకుంటే ఎంత బావుంటుంది?"

చూడబోతే అష్టోత్తర శతనామాలు కాదు–సహస్రనామాలు చదివేలా ఉన్నారు. తనమాటలు వినపడకుండాఉండాలని బాత్‌రూమ్‌కెళ్ళి తలుపు మూసుకున్నాను. అసలు మనశ్శాంతి ఉండాలంటే మనసుకు నచ్చినవి చూచి, కావలసినవి మాత్రమే వినిపించుకునేలాగా ఒక ప్రత్యేక పరిధిలో అంధత్వం, బధిరత్వం ఉండడం ముఖ్యం (సెలెక్టివ్ బ్లైండ్‌న్‌స్, డెఫ్‌నెస్.)

దంతప్రక్షాళనం, పాదప్రక్షాళనం పూర్తిచేసి క్రిందికివెళ్ళాను. కాఫీ గుమగుమలాడుతూ పిలుస్తోంది. ఏమాటకామటే చెప్పుకోవాలి. మావారు కాఫీ బాగా చేస్తారు.

"ఇంతకూ ఎంతమంది వస్తున్నారో ఇప్పటికైనా తెలిసిందా! ఇంకా తేలలేదా?" మావారి ప్రశ్న–నామనసులోని మాటనే అడిగారు.

"ఇప్పటిదాకా సగంమంది వస్తున్నారు. మిగిలిన సగంమంది విషయం తేలలేదు. అదే సందిగ్ధావస్థలో ఉన్నాను."

"అవునూ అందరికీ డైరెక్షన్స్ సరిగ్గా ఇచ్చావా? డిటూర్ సంగతి గుర్తుందా–మర్చిపోయావా. లేకుంటే అందరూ ప్రసాద్ గారింటికి వెళ్తారు." మరోప్రశ్నవేశారు.

తప్పదు. బాత్‌రూమే శరణ్యం. ఈదేశంలో బాత్‌రూమ్స్ ఇంతవిశాలంగా ఎందుకు కట్టించుకుంటారో ఇపుడు తెలుస్తోంది. భద్రతాస్థావరం అన్నమాట. అభిషేకం(స్నానం) పూర్తిచేసి పునరాచమనం (సెకెండ్ కాఫీ) కోసరం క్రిందికి వచ్చాను.

కిచెన్ కౌంటర్‌మీదా, డైనింగ్ టేబిల్ మీదా ఫ్రిజ్‌లో ఉన్న కూరగాయలన్నీ పరచివున్నాయి. "ఇదేమిటి? ఇవన్నీ ఎలా బయటికొచ్చాయి?"

"అవే నడచి వస్తాయనుకున్నావా? నేనే బయటికి తీసాను. ఆ భారతి, రత్న, రంజన పాకశాస్త్రంలో బాగా ఆరితేరినవారు. వాళ్ళను నీ వంటలతో మెప్పించడం జరిగేపనికాదు. హాయిగా కేటరింగ్ ఆర్డర్ చేయమంటే వినకుండా అందరికీ వండుతానన్నావు. పాపం నీసంగతి తెలీక అందరూ ఆవురావురుమని వస్తే కడుపులో కాళ్ళు పెట్టుకుని ఇళ్ళకెడతారు. గంట తొమ్మిదవుతూంది. ఇంతవరకూ ప్రారంభించలేదు. అందరూ వచ్చేవేళకు నీ పోపులతో ఇల్లంతా నింపేస్తావు."

నాకిది అలవాటే. పాపం మావారు పిల్లల్ని, నీసస్‌ని, నెవ్యూస్‌ని ఏమీ అనలేరు. ఈకాలం పిల్లలు మాటపడరుకదా!అందుకని ప్రతి శనివారం ఇలా నన్ను......క్రమశిక్షణలో ఉంచితే ఆయనకు అదో తృప్తి. ఎంతైనా పూర్వాశ్రమంలో గురువుగారు కనుక అప్పుడప్పుడూ ఊరుకుంటాను.

"ఇంతకీ వంటయేమిటి? పెరుగుగారెలు చేస్తున్నావా?"

"మళ్ళీనా? పోయినసారేగా పెరుగుగారెలు చేసాను. ఉండలుగా చేసి వేయిస్తే కాస్త సులభంగా అవుతుందనుకుంటే మీరేగా కన్నంపెడితే తప్ప గారె అవదనీ, పెరుగులో పోపువేస్తేతప్ప ఆంధ్రారుచి రాదనీ టీకా తాత్పర్యాలు చెప్పి, తర్జని, మధ్యమం, కనిష్ఠం అంటూ నాచేత శాస్త్రోక్తంగా ఆగారెలన్నింటికీ కన్నాలు పెట్టించారు. ఒక్కరైనా నా జింజర్ ప్రింట్స్‌ను మెచ్చుకున్నారా! ఆంజనేయస్వామికి, కార్తికేయునికీ వడమాల వేసేందుకు వీలుగా ఉంటుందనీ ఏ ఛాందసుడో కన్నంపెట్టి ఉంటాడు. ఆ గారెలకు కన్నం పెట్టకుంటే మీరేమో నా బుర్రకే కన్నం పెట్టేంతపని చేస్తారు."

ఏదేశమేగినా, ఎంత కాలమైనా–ఆవకాయ మరువరు–చాదస్తం వదలరు. కొంచెం మెచ్చుకుంటే చేయిదాటిపోతానని భయమేమో మావారెపుడూ ఇలాగ గిల్లికజ్జాలు సృష్టిస్తూ ఉంటారు.

"పోనీ పప్పుపులుసు చేసేయి. అందరూ ఆంధ్రులే. ఇష్టపడతారు. రోజూ నీ అరవసంబారు తినీతినీ విసుగేసిపోతూంది."

"అరవసాంబారేమిటీ? పెరుమాళ్ళు అన్నా, పురుషోత్తముడన్నా భగవంతుడే అయినట్లు సాంబారు అందరికీ ఒక్కటే. సాంబార్ ఈస్ సోఫిస్టికేటెడ్. సాంబారు పొడితెలీని రాతియుగంవారు. పప్పులో పులుసువేసి ఏదో చేస్తారు. మీరేగా ఒక్క ఇడ్లీలో గ్లాసుడు సాంబారుపోసి జుర్రుకుంటూ అజంతా హోటల్ అయ్యరుని తెగపొగుడుతూ సంబరపడిపోతారు."

"నీ మొహం నీకేంతెలుసు. మా బాలమ్మగారు పప్పుపులుసు ఎంత బాగా చేసేవారో!"

"అవునవును. మీ అమ్మమ్మగారి అక్కగారు బాలమ్మగారు ఫకీరు సాయబు పేటలో–రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో నా ఖర్మకొద్దీ ఈ పప్పుపులుసు చేశారట. అదేరుచి రావాలంటూ కాల్చుకు తింటున్నారు. ఆ మహాతల్లి రెసిపి చెప్పకుండా ఫార్వర్డింగ్ అడ్రస్సు కూడ ఇవ్వకుండా ఈలోకం వదిలిపోయింది. నేను రేపు మరోలోకంలో ఆవిడను కలుసుకుంటే తప్పక నేర్చుకుని వస్తాను. అయినా ఫకీరు సాయబు పేట ఏమిటీ పేపరు కాగితంలాగా!"

"పేపరంటే గుర్తు వచ్చింది. వాళ్ళకేదో పద్యమో, కథనో వ్రాసి వినిపిస్తానన్నావు. ముందుగానే ఆలోచించి వ్రాసివుంచితే బాగుంటుంది కదా!"

"ఆలోచన ఏముంది? మీమీదే వ్రాస్తున్నాను–ఒక చమత్కారం."

"నిజంగానే వ్రాసేవు. అందరూ మొగుడిమీద వ్రాసిందని తప్పు పట్టుకుంటారు."

"ఎందుకు తప్పుపడ్తారు? భానుమతీ రామకృష్ణ అత్తగారిమీద కథలల్లి అవార్డు తెచ్చుకున్నారు కదా! మీమీద వ్రాస్తే వాళ్ళదేం పోయింది? మీ కృష్ణలీలలు చదివి సంతోషిస్తారు." ఒ చమత్కారం విసిరాను.

"నీయిష్టం. ఏం చేసుకుంటావో " ఇంతలో నాల్గవసారి ఫోనుమ్రోగింది. ప్రొద్దున్నించీ వస్తున్నామనీ లేదా రాలేమనీ ఫోన్‌కాల్స్.

"ఇంతకీ ఈరోజు వంటకు మెన్యు కుదరలేదా? మాటలు మారుస్తున్నావు." అని పట్టువదలని విక్రమార్కునిలా శ్రీవారి ప్రశ్న.

"నాకిష్టమైన అవియల్ చేద్దామనుకుంటున్నాను." నిజం చెప్పేశాను.

"చచ్చాం! అవయవాలు కూడ ఒక వంటేనా! గుత్తివంకాయకూర చెయ్యి. కావాలంటే సాయంచేస్తాను.

"మీకో నమస్కారం. టైమ్ లేదు. ఈరోజుకిలా నన్ను వదిలేయండి." ఒ నమకం ప్రయోగించాను.

"ఆ శాస్త్రిగారి భార్యచూడు–పనసపొట్టుకూర,పోలిపూర్ణం, బూరెలు ఎంత బ్రహ్మాండంగా చేసారో–భోజనమంటే అలావుండాలి."

బాబోయ్! శృతిమీరిపోతూంది. రుద్రం చదవాల్సిందే! కానీ ఆయన తిరగబడి నామీద మంత్రపుష్పం చదివితేనో! లాభంలేదు. ఇలా చదువుకుంటూ పోతే కుప్పించి ఎగసిన కుండలంబుల కాంతితో నేనూ, మధ్యందిన మార్తాండునిలా మావారూ శస్త్రాస్త్రములు సంధించవలసి ఉంటుంది. నొప్పింపక తానొవ్వక తప్పించుకోవాలని అమ్మమ్మ చెప్పింది. ఏదోనెపంపెట్టి ఇంటినుండి పంపకుంటే నా ప్రాణాలు తినేస్తారింక. మార్జాలసంపర్కం అంటే ఇదేనేమో!

"పోస్టాఫీసు, బ్యాంకు 12 గంటలకల్లా మూసేస్తారు. మర్చిపోయారా! కార్ వాష్ కూడా చేయించాలి." గుర్తుచేసాను.

ఆయన వెళ్ళిపోయారు. ఇంక స్వేచ్ఛగా రాజ్యమేలుకోవచ్చు. ఇంతలో ఆరవసారి ఫోనుమ్రోగింది. రోజంతా ఇలా ఫోనుమీదనే ఉంటానేమో! అసలు పని జరిగేలాలేదు అపుడే 11 గంటలుదాటింది. సూక్ష్మంలో మోక్షం వెదకాల్సిందే. టెలిఫోను డెరెక్టరీ తీసాను– "హల్లో యీజ్ దిస్ అమరావతి? ఐ వాంటు ఆర్డర్ డిన్నర్ ఫర్ 30 పీపుల్ టునైట్"– హాయిగా ఊపిరి పీల్చుకున్నాను.**.**.**

(డిసెంబరునెలలో జరిగిన సాహిత్యసమూహంలో చదివిన అంశం)

## ద్వితీయ ఉత్తమ రచనల పోటీ

"ఈశ్వర" నామ సంవత్సర ఉగాది ఏప్రిల్ 8, 1997) సందర్భంగా, అమెరికాలో నివసిస్తున్న తెలుగు రచయితలను ఉత్తేజ పరిచే ఉద్దేశంతోనూ,ఔత్సాహికరచయితలను ప్రోత్సహించే అభిలాషతోనూ, ఈ ఉత్తమ రచనల పోటీలని నిర్వహిస్తున్నాం. గత ఉగాది( 1996) లో జరిపిన మొదటి పోటీ లో అనేకమంది రచయితలు పాల్గొని మా ప్రప్రథమ తెలుగు రచనల పోటీని దిగ్విజయంగా జరిపించారు. ఆ ప్రోద్బలంతో ఈ రెండవ పోటీలో నవలా రచన కూడా జోడించాం.

**ఉత్తమ కథానిక: మొదటి బహుమతి: $116 రెండవ బహుమతి: $58**

**ఉత్తమ గేయం: మొదటి బహుమతి: $116 రెండవ బహుమతి: $58**

**ఉత్తమ నవల: మొదటి బహుమతి $200**

**కథలు, గేయాలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ: ఏప్రిల్ 8, 1997 (ఈశ్వర నామ సంవత్సర ఉగాది)నవలలు మాకు చేరవలసిన ఆఖరి తేదీ: జూన్ 1, 1997.**

**ముఖ్య అంశాలు:**

1. తెలుగులో కథానికలు పది పేజీలు, గేయాలు రెండు, మూడు పేజీలు. నవల రెండు వందల పేజీలు. వ్రాత పతి మించ కూడదు
2. ఉత్తర అమెరికా నివాసు లైన రచయితల అముద్రిత, స్వీయ రచనలు మాత్రమే పోటీకి అంగికరింప బడతాయి. కలం పేరుతో వ్రాసినా, అసలు పేరు, చిరునామా, ఫోన్ నెంబరు మాకు తెలియాలి.
3. రచనలు వ్యావహారికంలో గాని, గ్రాంధికంలో గాని ఉండవచ్చును.
4. ఉత్తమ రచనల నిర్ణయం డా. పెమ్మరాజు వేణుగోపాల రావు (అట్లాంటా, జార్జియా) గారి ఆధ్వర్యంలో అజ్ఞాత న్యా య నిర్ణేతలు విడివిడి గానూ, కలిసి నిర్ణయిస్తారు.
5. బహుమతి పొందిన రచనలు, ప్రచురణార్థమైన మిగిలిన రచనలూ, పుస్తక రూపేణా ప్రచురించబడతాయి.
6. రచనలు దేశికాచారి గారి "పోతన" ఫాంట్స్ లో టైప్ సెట్ చేసి పంపించి, మాకు సహాయ పడితే చాలా కృతజ్ఞతలు.

**రచనలు పంపవలసిన చిరునామా:**

Vanguri Foundation Of America, Inc.
P.O. BOX 1948
Stafford . Tx . 77497

వివరాలకు: పి. వేణుగోపాల రావు:

ఇల్లు 404 634 4982, ఆఫీసు 404 727 4297

వంగూరి చిట్టెన్ రాజు :ఇల్లు, 281-493-9054, ఆఫీసు 281-4994444

# మెఱపులు : తిరుపతి యాత్ర

–వేమూరి వేంకట రామనాధం, Piscataway, NJ

మీలో చాలమంది తిరుపతి వెళ్ళి ఉంటారు, కనీసం వెళ్ళవలెనని అయినా కోరుకొని ఉంటారు. ఇండియాకు చుట్టంచూపుగా ప్రయాణంచేసే యన్.ఆర్.ఐ. తెలుగు హిందువులు బహుళ శాతంగా తిరుపతికొండ ఎక్కి వేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుంటారు. నా అనుభవంలోని ఒక సంఘటన ఇప్పటికీ నాకు గుర్తుఉన్నది, ఇరువది ఏండ్లక్రిందటిది. సహస్ర గుండాలతో యజ్ఞం జరుగుతున్న అసామాన్య సమయమది. ఎంతసేపో ఎన్నో విధాలుగానో ప్రయత్నించాము దర్శనంకోసం. ఇసుకవేస్తే రాలనట్లు క్రిక్కిరిసిన జనం త్రోపుళ్ళలో మాకు దేవాలయ ప్రవేశం అసంభవమయింది. ఎంతో ఖిన్నమయిన మనస్సులతో నేను మా కుటుంబము, తిరిగిపోయేముందు, దేవాలయ ప్రాంగణానికి వెళ్ళాము, "ఈ మాటికి ఇంతే మా భాగ్యం స్వామీ" అని దణ్ణంపెట్టుకుందామని. అనుకొనని రీతిని ఆక్షణంలో మన రాష్ట్రము ముఖ్యమంత్రిగారు, కొందఱు అనుయాయులు ముఖద్వారంవైపు వెడుతున్నారు. ప్రక్కకు తప్పుకోండని నెట్టబడిన గుంపులోనున్న మమ్మల్ని ఆ అనుయాయులలోని ఒకరు, నా పూర్వవిద్యార్థి, పసికట్టి, "మాస్టరుగారు, అక్కడ నిలబడ్డారేమండి, రండి" అని తమతో తీసికొని వెళ్ళాడు, గర్భాలయంలోనికి. అంతకు ముందెన్నడు చిక్కనంత దీర్ఘదర్శనం ఆనాడు మాకు దొరికింది, అదృష్టానికి నిర్వచనంలాగా. తిరుమలలో భగవద్దర్శనం కోసం మనం పొందే ఆరాటం ఎంత నిబిడమైనదో సూచించటానికి నా ఉదాహరణనే యిచ్చాను.

తిరుపతి యాత్రికుల బృందం ఎంతగా పెరిగిపోతున్నదో యీ మధ్య ప్రయాణం చేసినవారికి తెలిసి ఉంటుంది. కొన్ని ఏళ్ళక్రింద ఒకటే రోడ్డు ఉండేది, ఇప్పుడు రెండురోడ్లు, ఒకటి తిరుపతి నుండి తిరుమలకు ఎక్కటానికి, రెండవది దిగటానికి. ఆవిధంగా రవాణా వసతిని పెంచారు. ఇలా యాత్ర చేసేవారికి వేంకటేశ్వరస్వామి దర్శనం ఒక్కత్రుటి మాత్రమే. నా "సన్నుతి" లో నేను వ్రాశాను, ఎంత కష్టపడి వెళ్ళినా, "ఇంతకు నీ సమక్షము లభించుటయే నిముసమ్ము సేపౌ," అని. కవిసమయంగా నిముసమన్నాను కాని, నిజానికి అందులో చిన్న భిన్నప్రాయం నేటి దర్శనావకాశం. ఇది తప్పదు, రోజులోగల నిముసాలను వచ్చే గుబురులతో భాగిస్తే.

ఎంతో ప్రయాసపడి, ఎంతెంతో దూరాలనుండి, యీ భిన్నక్షణ దర్శనంకోసం అంతులేని మూకలుగా ప్రజ ఎందుకు మూగి వస్తున్నారు, అన్నప్రశ్న నన్ను నిరంతరం తఱుముతున్నది. నా మథనను "కాదంబిని" అన్న పద్యకావ్యంలో ఈవిధంగా వ్యక్తంచేశాను, వేంకటేశ్వరస్వామిని ఉద్దేశించి:

"ఇందుగల డందులేడను
కందము భావమ్ము యుగ యుగమ్ముల విదిత
మ్మందఱకైనను నీకై
యెందులకో తిర్మలాద్రి కేచన, రామా."

సర్వాంతర్యామియైన భగవంతుడు

"కవికాలంలో కొలువున్నా డా
వెలకట్టని సొమ్ముల తళతళలో,
గిరులు పొరలుగా గద్దెను నెఱపే
తిరుపతి తిరుమల శిరోభూషగా."

అని నా యిటీవలి "విరిసరుల" లో తిరిగి ప్రశ్నించాను. నా మిత్రుడొకడు, ప్రతిభావంతుడు, పరిపక్వహృదయుడు ఒకసారి అన్నాడు, తిరుమల వేంకటేశ్వరస్వామి విగ్రహంలో ఏదో ప్రత్యేక ఆకర్షణశక్తి ఉన్నది, అని. ఇది అలా ఉండగా నాకు చూసినకొలది, అనగా ఒకమారు కన్న తరువాత మఱొకమారు ఆ విగ్రహంలో అధికమైన దీప్తి యేదో ఉన్నట్లు తోచదొడగింది. ఈ అనుభూతి నా "సన్నుతి" లో ఇలా వెల్లడించాను.

"నీ దివ్యత్వములో ననుక్షణము సందీప్తాధిక స్ఫూర్తి యే
దో దట్టమ్ముగ నిండి యుండవలె సద్యోవిస్ఫుతి ప్రౌఢిమన్;
లేదా, యెప్పడి కప్డె నీ కనుల భూరి జ్యోత్స్నలో ప్రాతవే
నీ దృశ్యమ్ముల జ్ఞప్తి పల్చపడునో నిర్నిద్రమౌ నా హృదిన్."

మఱొక "లేదా" కాలక్రమాన నాకు తోస్తోంది. అక్కడ నిల్చియున్నదొకటే శిల అప్పటికి ఇప్పటికి, కాని అది చూచే కనులలో, ఆకనులవెనుక కళ్ళెములను త్రిప్పే మనసులో మార్పులు కలుగుతున్నాయి, అనుకుంటాను. ఈభావం నా "విరిసరుల" లో ఒక గేయరూపంలో పొదిగాను.

"కోవెల లోపలి దేవుల బొమ్మల
పావన మహిమలు ఎన్నాళ్ళో
నీ హృదయంలో చెదరని గురితో
ఊహ వెలింగిన యన్నాళ్ళే."

నా మిత్రుడు వెలిబుచ్చిన "ప్రత్యేకాకర్షణ" ఆ శిలలో లేదు, ఆ శిలను ఆకర్షవంతంగా కనిపెట్టగల అతని కనులలో, మనస్తత్వంలో, అనుభూతిలో ఉంది.

మఱల తిరుపతి యాత్ర చేసే జనాభావంకకు తిరుగుదాం. సాధారణంగా చాలమంది ఏదోకోర్కెతో వెడతారు. వేంకటేశ్వరస్వామికి మొక్కుకుని, ఆ మొక్కుబడిని చెల్లించటానికి వెడతారు.

"ఏదేవునితో నైనను
వాదము పడవచ్చుగాని, వలదో యీ లా
వా దేవీ లా తిరుపతి
మీదును గుఱియించి యెంత మాత్రము"

అన్న బెగడుతో బహుశ్రమలకైనా ఒర్చి తిరుమలకు ప్రయాణంచేస్తారు. ఇలాంటి కోర్కెతో భగవంతుని దర్శించటం, పైగా ముడుపులను అర్పించుకుంటే ఆయన తృప్తిచెంది తమ వాంఛితం నెరవేరుస్తాడని అనుకొనటం, ఆయనను మన (మానవ) స్థాయికి దింపటమవుతుంది. మన వ్యవహారాలలో ఈ కథనంనడుస్తుంది; అదే దేవునియెడ వర్తింపచేయటం మన అపరిపక్వతకు తార్కాణమవుతుంది. భగవద్గీత సప్తమాధ్యాయంలో భగవంతుని భజించేవారు నాలుగురకములని చెప్పబడ్డది: ఆపదలో ఉన్నవారు, విజ్ఞానం అన్వేషించేవారు, భాగ్యంకోసం తపించేవారు, జ్ఞానంకలవారు. ఇందులో మూడవతరగతి తక్కువ తరగతి. శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ వ్యాఖ్యానంలో, పరీక్షలో ఉత్తీర్ణతకోసం ప్రార్థించటం హేయకరమని చెప్పారు. అయితే అనుభవరీత్యా తిరుపతి ప్రయాణికులను రెండుభాగాలుగా పరిగణించవచ్చును. ఒకపాయ నిర్ణేతమైన కోర్కెకోసం, లేదా తనవృత్తి ఫలాధిక్యముకోసం వేంకటేశ్వరస్వామిని తమవైపు మొగ్గించుకోచూసేవారు; రెండవపక్షం అమాయకంగా ఆయనకు చేతనైనది అర్పించి తిరిగివచ్చేవారు. ఈ రెండవతెగ సన్మార్గగాములని చెప్పాలి. వీరయినా తిరుపతి కొండకు ఎందుకు వెళ్ళాలి

అంటే, ఒకటే సమాధానం–వాస్తవిక పరిస్థితులకు పనికి వచ్చేది: నిజంగా రూపంలేని పరమాత్మను సమీపించే ప్రయత్నంలో ఒకరూపాన్ని నిశ్చింతగా మనస్సులో ఉంచుకొని యేదో ఒక యోగమార్గంలో అరూపమైన దివ్యత్వాన్ని దరిచేరవలెనని. ఈ సమర్థన లోభపూరితులై కేవలం వాంఛాసిద్ధికోసం ఇంతకింత డబ్బుకట్టలు హుండిలో పడవేసేవారికి వర్తించదు. నా "సన్నుతి" లో ఈభావం ఇలా వివరించాను.

"తిరుపతి యాత్ర మాత్రమొకతీరును జీవనయాత్ర యంతయున్
మఱియొక తీరునైన ప్రజ మాంద్య తమస్సున తమ్ముదామె సం
బరమున మోసపుచ్చుకొను వారలు; భక్తికృతుల్ ప్రవర్తన
మ్మరదము రెండు చక్రముల యట్టులు సాగవలెన్ సమప్రభన్."

తిరుపతి హుండిలో పడే సొమ్ములు ఏటేట వర్థమానసూత్రానికి ఉదాహరణగా ఉన్నాయి. ఇది ఒక ముఖ్యమయిన దృష్టిలో అభినందించవలసిన విషయం. ఆ మూటలు ఎవరువేసినా, ఏ కారణంతో వేసినా, ఏ కోర్కెలమాలిన్యంతో కట్టలుకట్టి పైకం అందులో జార్చినా, ఏరీతుల సంపాదించిన పైకం అదిఅయినా, భౌతికంగా ఒక ప్రయోజనం వాటిల్లుతుంది. ఆధనం దేవుని పేర, తిరుపతి తిరుమల దేవస్థానం బోర్డువారి నిర్ణయంతో, సాంఘికకార్యాలకు వినియోగం అవుతుంది: పాఠశాలలకు, ఆసుపత్రులకు, అన్నదానాలకు, దేవాలయ రక్షణకు (కొంత ఆ విగ్రహానికి నగలకోసంకూడ వ్యయం చేస్తారనుకోండి.) విశాలదృష్టితో పరిశీలిస్తే మఱొకతీరున రానట్టి ద్రవ్యం ఈ సత్కార్యాలకై యీరీతిని వస్తున్నదన్నమాట.

అంతేకాదు, ఆర్థికమాంద్యంగల దినాలలో ప్రభుత్వం మొదలయిన సంస్థల ధనపటిష్ఠిత ప్రస్ఫుటంగా తగ్గటం మనం గమనిస్తున్నాం. కాని తిరుపతి వెంకన్న ఆదాయంమాత్రం తఱగదు. ఒకవిధంగా కారణం విపులీకరించవలెనంటే ఇలా చెప్పవచ్చును: ధనార్జన–అవకాశాలు తగ్గిన ఆర్థిక పరిస్థితులలో, ధనంకోసం భగవంతుని ప్రార్థించే అవసరం అధికంగా ఉంటుంది. ఈ విధంగా గడ్డురోజులలో ధనవాంఛతోను, సౌభాగ్యవంతమైన దినాలలో ఉన్నదన్న కారణంగాను, ఈ వడ్డికాసులవానికి ఎప్పుడూ రాబడి బాగానే ఉంటుంది. వ్యాజస్తుతి పూర్వకముగా ఈభావం వెలువరించిన యీపద్యం చూడండి, "కాదంబిని" నుండి:

"వ్యాపారమన్న నీదే
లే, పాడియు పనులు పంటలేగతి నున్నన్
నీ పెరిగెడు రాబడిలో
లోపము రాదయ్య యొక్క రూకయు రామా."

"రామా" అన్నది కాదంబినిలోని అయిదువందల కందాలకు మకుటం.

నేను ఇండియావెళ్ళి తిరుపతి దర్శించిన పిదప ఆ ముచ్చటలు ఆప్తమిత్రుల మధ్య వచ్చినప్పుడు, దాదాపు ప్రతిసారి ఒకప్రశ్న రేకెత్తుతుంది: ఈ విఱగబడే గుంపులకు కారణం పెరిగే భక్తియా, లేక ప్రస్తుత దైనిక ప్రవర్తన ప్రేరేపించే లోని పిరికితనమా, అని. ఈ రెండవదానికి ప్రస్తుత భారతంలో గట్టి కారణాలున్న సంగతి అందఱకు విదితమే. సాంఘికశాస్త్ర పరిశోధకులకిది సులభసాధ్యంకాని సమస్యయే.

చివరికొకమాట. తిరుపతి కొండలో ఎంతమాహాత్మ్యము ఉన్నా, తుట్టతుదిని నీ "మానస మందిరానికి సమంబగు కోవెల యెందునున్నదే?" ("సన్నుతి" నుండి.)

ఈవ్యాసంలో నా రచనలనుండి వేంకటేశ్వరస్వామికి సంబంధించిన పద్యాలుకొన్ని ఇరికించాను; క్షమించండి. అవి నాకు ఆయనకు మధ్య నలుగుతున్న సంబంధాలను సూచిస్తాయి.....

☆☆☆☆☆


KALA-BHAVAN

( School of Indian Dances )



is glad to announce that

**KUCHIPUDI** dance classes are being conducted by

**Indira Sree Ram**

(Disciple of Vempati Chinna Satyam)

***at New Jersey, Queens, Long Island and Connecticut***

**We are also holding a "KUCHIPUDI" DANCE SUMMER CAMP.**

**Please call for further information and for the nearest location to you.**

**516-775-1389** **203-847-3785** **908-985-5156**



# DAMA VENKAIAH ASSOCIATES

## TAXES, INSURANCE & PENSION SERVICES (T.I.P.S)

## EXPERTISE ON ESTATE TAXES

**140-14 Laburnum Avenue**
**Flushing, NY 11355**

(718) 762-7173, (718) 961-3654, (908) 463-1220
Fax: (718) 359-7384

Seminars on Estate Taxes, Insurance & Pension
Call for convenient locations



# A half century of low cost

**20-year dividend histories**
**Whole life, Male age 35, Issues 1921-1970**

| Year: | Ranked first: | NML rank: |
|---|---|---|
| 1941 | Metropolitan | 2 |
| **1942** | **Northwestern Mutual** | 1 |
| **1943** | **Northwestern Mutual** | 1 |
| **1944** | **Northwestern Mutual** | 1 |
| **1945** | **Northwestern Mutual** | 1 |
| 1946 | Mutual Life Assurance, Canada | 2 |
| **1947** | **Northwestern Mutual** | 1 |
| 1948 | Teachers Insurance & Annuity | 2 |
| 1949 | Mutual Life Assurance, Canada | 2 |
| 1950 | Mutual Life Assurance, Canada | 2 |
| 1951 | Mutual Life Assurance, Canada | 2 |
| 1952 | Mutual Life Assurance, Canada | 2 |
| 1953 | Mutual Life Assurance, Canada | 3 |
| 1954 | Great West, Canada (non-par) | 3 |
| 1955 | Manufacturers (non-par) | 4 |
| 1956 | Metropolitan | 2 |
| 1957 | Metropolitan | 2 |
| **1958** | **Northwestern Mutual** | 1 |
| 1959 | Metropolitan | 3 |
| 1960 | Metropolitan | 2 |
| 1961 | Metropolitan | 2 |
| **1962** | **Northwestern Mutual** | 1 |
| **1963** | **Northwestern Mutual** | 1 |
| 1964 | New York Life | 2 |
| 1965 | Mutual of New York | 7 |
| 1966 | Mutual of New York | 7 |
| 1967 | John Hancock | 3 |
| 1968 | John Hancock | 2 |
| 1969 | John Hancock | 2 |
| **1970** | **Northwestern Mutual** | 1 |
| **1971** | **Northwestern Mutual** | 1 |
| **1972** | **Northwestern Mutual** | 1 |
| **1973** | **Northwestern Mutual** | 1 |
| **1974** | **Northwestern Mutual** | 1 |
| **1975** | **Northwestern Mutual** | 1 |
| **1976** | **Northwestern Mutual** | 1 |
| **1977** | **Northwestern Mutual** | 1 |
| **1978** | **Northwestern Mutual** | 1 |
| **1979** | **Northwestern Mutual** | 1 |
| **1980** | **Northwestern Mutual** | 1 |
| **1981** | **Northwestern Mutual** | 1 |
| **1982** | **Northwestern Mutual** | 1 |
| **1983** | **Northwestern Mutual** | 1 |
| **1984** | **Northwestern Mutual** | 1 |
| **1985** | **Northwestern Mutual** | 1 |
| **1986** | **Northwestern Mutual** | 1 |
| **1987** | **Northwestern Mutual** | 1 |
| **1988** | **Northwestern Mutual** | 1 |
| 1989 | State Farm | 2 |
| **1990** | **Northwestern Mutual** | 1 |

**Source: Best's Review, Best's Flitcraft Compend**

With Best's first study using historical 20-year interest-adjusted cost indexes in 1973, Northwestern began an unprecedented 16 consecutive first-place rankings.

But what happened before Best's 20-year actual histories using interest-adjusted cost indexes?

Northwestern Mutual's Actuarial Department, compiled an independent study of policies issued as far back as 1921 — 50 years of 20-year dividend histories. Included were companies ranked among the current top 25 in assets, among them several companies issuing nonparticipating policies. Their research shows 28 first-place rankings by Northwestern in the last 50 years.

Companies ranking first with the lowest 20-year interest-adjusted surrender cost index since 1941 are:

| Company | 1st-place rankings |
|---|---|
| Northwestern Mutual | 28 |
| Metropolitan | 6 |
| Mutual Life Assurance, Canada | 6 |
| John Hancock | 3 |
| Mutual of New York | 2 |
| Great West Life, Canada | 1 |
| New York Life | 1 |
| Teacher's Insurance & Annuity | 1 |
| Manufacturers | 1 |
| State Farm | 1 |

**Northwestern Mutual Life®**

The Quiet Company® Where actions speak louder than words.



# The Carnatic Music Association Of North America, Inc.

## Has great pleasure in Announcing its Spring Program

Saturday, March 22, 1997 3:30PM
**Sri U. Srinivas - Mandolin**
**Sri S. D. Sridhar - Violin**
**Sri Palghat Raghu- Mrdangam**
**Master Anand - Mrdangam**
Somerville High School, Davenport Ave., Somerville, NJ

Saturday, April 12, 1997 3:30PM
***Sangeetha Kalanidhi* Dr. N. Ramani - Flute**
**Sri Anantha Krishnan - Violin**
**Sri Tiruchi Sankaran - Mrdangam**
Somerville High School, Davenport Ave., Somerville, NJ

Saturday, May 10, 1997 6:00PM
A Scintillating **DANCE BALLET**
***"LAKSHMI PRABHAVAM"***
**Choreography by Smt. Radha**
**Music by Sri Ravikiran (Chitraveena Maestro)**
**Music Compositions by Sri Thanjavur Sankara Iyer**
New Brunswick High School, Livingston Ave., New Brunswick, NJ

**FOR INFORMATION CALL:**

1. Mrs. Asha Janardhan (908) 322-8750
2. Mr. Y. Chandramouli (908) 432-9663
3. Mr. T. V. Krishna (201) 927-1662
4. Mr. N. Ramanan (201) 239-5660
5. Dr. S. Sowrirajan (908) 972-4303
6. Mr. Swami Nathan (201) 586-4301
7. Mr. G. S. Subbiah (914) 638-4841
8. Dr. Uma Roy (201) 262-7151
9. Mrs. Vasudha P. Natarajan (908) 572-3748
10. Mrs. Vijaya Venkatesh (908) 665-9256

**TICKET INFORMATION:**
**Mandolin(3/22), Ramani(4/12) and Dance Ballet(5/10)**

| | Combination | Individual |
|---|---|---|
| Members | $40 | $15 |
| Non Members | $55 | $20 |
| Front 6 Rows: Members | $60 | $25 |
| Front 6 Rows: Non Members | $75 | $30 |

**Concerts FREE for CMANAJr. Members. All combination tickets must be purchased before the first concert (3/22/97)**

**Do Not Miss Other Fine Concert Series**
1. April 27, 1997 - Sri K. V. Narayanaswami
2. May 31, 1997 - Sri Balaji Shankar
3. June 14, 1997 - Sri O. S. Thiagarajan

**All concerts at HTCS Auditorium, Bridgewater, NJ**

Individual Tickets for KVN, Balaji Shankar andOST concerts areavailable

**Grand Season Ticket for all 6 programs**
***Members*; $60 *Non Members* : $80**

# A QUICK TAX REFERENCE GUIDE FOR 1996 AND 1997

**( CONTRIBUTED BY: VIJAY GAVINI, EDISON, NJ)**

For investors, taxes are an important consideration in a financial planning strategy. The quick reference guide that follows provides an overview of current tax rates for 1996 and 1997 and was prepared in accordance with current federal tax legislation. (The 1997 figures are based on preliminary estimates that will be finalized in December 1996.) You should, of course, consult a tax professional before making any tax-related investment decisions.

## 1996-97 Quick Tax Reference Guide

Individual Tax Rates
1996 and 1997 retain the same five individual tax brackets: 15%, 28%, 31%, 36% and 39.6%.

Exemptions
$2,550 per person for 1996; $2,650 per person for 1997.

Standard Deductions
For 1996 -- Single: $4,000; joint: $6,700; head of household: $5,900; married filing separately: $3,350.
For 1997 -- Single: $4,750; joint: $6,900; head of household: $6,050; married filing separately: $3,450.

Capital Gains
Long-term capital gains are taxed at a maximum rate of 28%; short-term capital gains are taxed at the same rate as ordinary income.

Capital Losses
Capital losses can be used to offset capital gains, dollar For dollar. Up to $3,000 of excess losses can offset Ordinary income, with any balance carried forward indefinitely.

Deductible IRA Contributions
If neither spouse is an active participant in a qualified Contributions retirement plan, IRA contributions are deductible regardless of adjusted gross income (AGI). The contribution limit for 1996 and 1997 is $2,000 for an individual IRA. In 1996, the limit is $2,250 for a combination with a spousal IRA. The $2,250 may be divided any way, provided no account receives more than $2,000.

Effective for the 1997 tax year, the IRA contribution limit for *non-wage earning spouses* has been increased to $2,000 (from $250), which will allow spouses who do not work outside the home to increase their ability to build a source of retirement income. Therefore, in 1997, the combined IRA contribution limit for a married couple is $4,000.

No contribution may be made to any IRA for a year in which the owner of that IRA attains the age of 70 ½ or in subsequent years. But a contribution may be made to the IRA of that person's non-wage-earning spouse if the spouse is under age 70 ½ and the first spouse is still working.

If *either* spouse is an active participant in a qualified retirement plan, then the following schedule will apply:

If you and your spouse are joint filers with AGI of less than $40,000 ($25,000 for single individual filers), your IRA contribution is fully deductible, up to $2,000.

If you and your spouse's joint AGI is above $50,000 ($35,000 for single filers), your IRA contribution is not deductible.

If you and your spouse's joint AGI is between $40,000 and $50,000 ($25,000 and $35,000 for single filers), your IRA contribution is partially deductible and is phased out

Evenly. For example, married couples with an AGI of $45,000 would be able to deduct one-half of their IRA contribution. The annual IRA contribution limits described above are applicable, regardless of whether contributions are deductible or non-deductible.

Alternative Minimum Tax
The alternative minimum tax (AMT) rate is 26% on the first $175,000 of AMT income and 28% on the balance. AMT applies only if it exceeds the Regular tax.

Itemized Deductions --Mortgage Interest
Deductions on mortgage interest are limited to $1,000,000 of debt. Deductions on home equity loans are limited to $100,000 balances, with few restrictions on how you may use the proceeds of the loan.

Consumer Interest
Nondeductible

Investment Interest
Generally deductible up to net investment income.

State and Local Income Taxes and Real Estate Taxes
Deductible

Charitable Contributions
Deductible, within percentage limits.

Miscellaneous Expenses
Excess above 2% of AGI is deductible. Includes employee business and investment expenses.

Employee Deductions for Business Meals and Entertainment
Generally, 50% deductible in 1996 and 1997 and subject to miscellaneous expense floor of 2% Entertainment of AGI.

Custodial Accounts
For 1997, unearned income of children under age 14 are taxed at the parents' marginal rate to the extent it exceeds $1,300 (first $650 is tax-free, second $650 is taxed at children's rate).This is the same as in 1996.

This article does not constitute tax advice. Investors should consult their personal tax adviser before making any tax-related investment decisions. Information and data in this report were obtained from sources considered reliable. Their accuracy or completeness is not guaranteed and the giving of the same is not to be deemed a solicitation on Dean Witter's part with respect to the purchase or sale of securities or commodities.

# Arya International Communications Corporation



ARYA COM™

# Call India 59¢ Per Minute

**24 Hours / 7 Days a Week**
**$ 100 Prepaid Calling Card**

**ANY TIME / ANY DAY**

- *No Switching*
- *No Monthly Fee*
- *No Minimum Usage Required*
- *Call From Any Phone To Any Number In INDIA*

Make check for $ 100 payable to **ARYA COMMUNICATIONS**
and mail to the address below:

## *ARYA INTERNATIONAL COMMUNICATIONS CORP.*

261 Central Avenue, Jersey City, NJ 07307
Tel: (201) 792-9600 • Fax: (201) 792-9659

# 1-800-746-3920

*Wanted: Agents/Distributors*

**MAJOR MERGE OF THE TWO LEADING COMPANIES**

*Mr. SRINIVAS POLAVARAPU*
**PACIFIC CONTRACTS, INC.**
*PARSIPPANY, NEW JERSEY*

&

*Mr. VISHNU DEVNANI*
**INT'L TEL. & COMMUNICATIONS**
*JERSEY CITY, NEW JERSEY*

# A World Telugu Conference in Hyderabad

P.Venugopala Rao, Atlanta

The second conference of the World Telugu Federation was held recently in Hyderabad from December 27th to 29th, 1996. I had the privelege and opportunity to participate in two of its events as a specail guest - a seminar on Telugu language and literature and Kavisammelanam.

The three-day event was filled with cultural programs, seminars, and exhibitions in addition to the plenary seessions in and around the Public Gardens. The seminars were devoted to subjects such as women's forum, business activities, health sciences, education, language and literature, and art and culture. There was live coverage of the programs in local TV and widespread coverage in daily news papers. The conference was more or less like our TANA or ATA conventions in U.S.A. except on a larger scale. It almost looked as though they have imported our North-American 'style'. The quality of the cultural programs is certainly high but not obviously enough to secure the approval of the local audiences. There were not many performances of the grand masters of our "culture", as many have commented.

The conference events were open only to those who registered themselves as delegates by paying the 'dues'. This was obviously a departure from the tradition of having open and free admission for events of this general character. There were delegates from Malaysia, Mauritius, South Africa, North America and Europe - the total of whom did not exceed three or four hundred. One news paper report said there were only twenty delegates from Europe and North America. Thus the majority of the delegates who were in attendance were probably residents of Hyderabad. There were no estimates of delegates who came from other parts of India. The conference organizers apparently had the full support of the state government headed by Chandrababu Naidu. By the end of the conference it was announced that the state government would donate a suitable piece of land in Hyderabd area to the Federation to construct a building that can be used as an information and guiding center and also serve as a link between the native and pravasa Andhras.

Among the highlights of the performing arts are the Kuchipudi dances by Sobha Naidu, a dance drama called Rudramakalapam by Dr. Aruna Bhikshu, Arthanariswara Yakshaganam by Mandapaka venkateswara Rao's troupe, Burrakatha by D.A. Narayana's troupe from Vijayanagaram, and of course the delightful performance of Ramayana, a Kuchipudi Ballet presented by Vempati China Satyam's troupe which included Sasikala from Atlanta. A one act play called 'Silence Please' written by Sankaramanchi Parthasarathi and directed by Tallvajjhula Sundaram drew special applause. Most of these cultural programs were presented in Ravidra Bharathi. A Kavisammelanam of about fifteen poets conducted by Sri M.N.Reddy drew overflow audience in Ravindra Bharathi auditorium and reminded all o us that literary creativity is still appreciated by general public.

At the seminar on language and literature, a special appeal was made to the state government to protect and promote the use and learning of the Telugu language. The current educational curriculum in schools and colleges in Andhra Pradesh apparently does not emphasize the learning of Telugu language. It provides enough loop holes so that one can sail through the educational years from elementary school to college without ever learning the Telugu language formally. Dr. C.Narayana Reddy pointed out that this situation is unacceptable and that measures should be taken that every body in Andhra must get a decent 'dose' of Telugu language by the time he or she finishes education. On a lighter note, a delegate from Malaysia complained that he could not use his Telugu language in the capital of Andhra Pradesh to speak with the auto and rikhsa drivers and in many public places as well.

Gazing the reactions of the public and the media in Hyderabad and elsewhere in India, the conference did not attract a whole lot of attention from the public, in spite of the fact that the city was decorated everywhere with banners announcing the conference, but certainly paved the way for possible future activities that could be helpful to pravasandhras.

The "NRI" has become the most often repeated word during these conference days. What NRI's can do to their home land? What Andhra Pradesh can do to NRI's ? These questions were posed by many in many contexts. No sustained dialogue was maintaned in any quarter, yet there was a recognition that responsibility lies on both sides.

I had also the opporunity to meet and address many groups of scientists, writers and plain common folk during my travels in AndhraPradesh One particular comment by a member of an audience in Vijayawada is worth sharing with our readers here in North America " There is a general feeling prevailing among us here that these America - returned young people, who come back for a short trip, get married and go back .When finally after some time their spouses were able to join them, they mistreat them and even divorce them. How can you help help us from landing into such difficult situations? What are you doing there to prevent such disasers?". I realize that is not a baseless comment. There is truth behind such comments. My answers need not be part of this report, but I leave the readers to think about it for themselves.



# చైతన్య స్రవంతి

సన్నపరెడ్డి కృష్ణారెడ్డి

మెయిన్ రోడ్లోంచి మలుపుతిరిగి గుడి వీధిలో అడుగుపెట్టగానే అవ్యక్తమూ, అనిర్వచనీయమూ అయిన మధురానుభూతి నా మనసంతా పరచుకొంది.

పచ్చగా కళ్ళాపిజల్లి, రంగవల్లులు తీర్చిన ముంగిళ్ళూ, ప్రహరీ మీద నుంచి రోడ్డు మీదికి వాలిన కొబ్బరాకులతో పచ్చటి లోగిళ్ళూ — వాటి మధ్య నడుస్తుంటే హాయిగా అనిపించింది.

జనవరి నెల కావటంతో ఏడు గంటలైనా ఇంకా చలిగానే వుంది. రెండు చేతులూ ప్యాంటుజేబుల్లో పెట్టుకొని, డిగ్రీలో వుండగా ఆ వీధిలో గడిపినప్పటి స్మృతుల్ని గుర్తుచేసుకొంటూ మెల్లిగా నడుస్తున్నాను.

మిగిలిన నగరమంతా అప్పటికీ, ఇప్పటికీ ఎంతో మారినా, ఆ వీధిలో మాత్రం మునుపటి ప్రశాంతతా, స్వచ్ఛతా అలాగే వున్నాయి.

వీధికి అటూ ఇటూ వున్న ఇళ్ళలో నాక్కావలసిన ఇంటి కోసం చూస్తూ తాపీగా నడవసాగాను. అప్పటికీ ఇప్పటికీ ఆ ఇళ్ళలో ఏ మాత్రం మార్పు రాలేదు. అప్పుడు ఖాళీగా వున్న ఒక రెండు ప్లాట్లలో ఇళ్ళు వెలిశాయంతే.

కొంచెం ముందుకి నడిచాక కనిపించింది నేను వెతుకుతున్న పచ్చ మేడ. ఆ ఇంటిని చూడగానే నా మనసు ఓ క్షణం లయ తప్పింది. నా జీవితంలో ఎన్నో తీయని అనుభూతులు ఆ ఇంటితో ముడివేసుకొని వున్నాయి.

తలెత్తి చూశాను. డాబా మీది గది అలాగే వుంది. నేను డిగ్రీ చదువుతున్నప్పుడు అందులో మూడు సంవత్సరాలు గడిపాను.

తెరిచిన గేట్లోంచి లోపలికి చూశాను. అరవై ఏళ్ళకి కొంచెం అటూ ఇటూగా వున్న వ్యక్తి ఇంటి ముందు నిలబడి సూర్యనమస్కారాలు చేస్తున్నాడు.

మెడలో రుద్రాక్షమాల, నుదుటి మీద విబూది రేఖలు — మూర్తీభవించిన తేజస్సులా వున్న ఆయన్ని వెంటనే పోల్చుకున్నాను — సంగమేశ్వరశాస్త్రి.

లోపలికి తేరిపార చూశాను. మరెవ్వరూ కన్పించ లేదు. అన్నపూర్ణమ్మగారు ఎలా వున్నారో... అవంతి పండక్కి వచ్చివుంటుందో లేదో?!

అవంతిని తల్చుకోగానే, అప్పటివరకూ అణచిపెట్టిన గతం తాలూకూ స్మృతులన్నీ ప్రవాహంలా విరుచుకుపడ్డాయి.

ఎనిమిదేళ్ళ క్రితం నేను మొదటిసారి ఆ లోగిలిలో చూసిన — చిలిపితనం, అమాయకత్వం కలగలిసి తీర్చిదిద్దిన పదహారేళ్ళ అవంతి కళ్ళ ముందు మెదిలింది.

ఎనిమిదేళ్ళ క్రితం, డిగ్రీ చదవటానికి తొలిసారిగా మా వూరు వదిలి విజయవాడ రావాల్సి వచ్చినప్పుడు మొదట బెంగపడ్డాను — బొత్తిగా తెలియని కొత్తచోటికి వెళ్తున్నందుకు.

నాన్నగారు వచ్చి సంగమేశ్వరశాస్త్రిగారిని పరిచయం చేసి, ఆయనింట్లోనే డాబా మీది గది అద్దెకి కుదిర్చి వెళ్ళారు. అద్దె తీసుకోవటానికి శాస్త్రిగారు ఒప్పుకోలేదు. బలవంతపెట్టిన మీదట నామమాత్రపు అద్దె నిర్ణయించారు. భోజనం కూడా తమింట్లోనే చేయమని బలవంతపెట్టాడాయన. కానీ నేను నొప్పుకోలేదు. మెయిన్ రోడ్‌లోని ఓ మెస్‌లో చేసేవాడిని.

నెల తిరిగేసరికల్లా మొదట్లో వున్న బెరుకూ, కొత్తదనం పోయాయి.

నాది బిడియమో, రిజర్వ్‌డునెస్సో, తెలీదుకానీ, కాలేజీలో నేనెక్కువ మందితో స్నేహం పెంచుకోలేకపోయాను.

సాయంత్రం కాలేజీ ముగిసిన వెంటనే నేరుగా రూంకొచ్చేవాడిని. స్నానంచేసి ఆరుబయట కుర్చీలో కూర్చుని లెండింగ్ లైబ్రరీ నుంచి తెచ్చుకున్న ఆర్థర్ హెయిలీనో, సిడ్నీషెల్డాన్‌నో చదువుతూ గడిపేసేవాడిని. ఎనిమిదవగానే మెస్‌కెళ్ళి భోంచేయటం, రూంకొచ్చేటప్పుడు శాస్త్రిగారు పలుకరిస్తే ఆయన్తో కాసేపు కబుర్లు చెప్పటం, పైకొచ్చి క్లాసు బుక్సు చదువుకోవటం, మూడ్ బాగోలేకపోతే దగ్గర్లో ఏదైనా ఇంగ్లీషు సినిమా వుంటే వెళ్ళటం — క్లుప్తంగా ఇలా వుండేది నా దినచర్య.

నేనా గదిలో ప్రవేశించిన రెండు వారాల తరువాత ఆ ఇంట్లో శాస్త్రిగారూ, ఆయన అర్థాంగి అన్నపూర్ణమ్మ కాక మూడో వ్యక్తి కనిపించింది.

ఓ రోజు సాయంత్రం కుర్చీలో కూర్చుని నవల చదువుకొంటూండగా ఎవరో మెట్లెక్కి వస్తున్నట్టు గజ్జెల శబ్దం వినిపించింది. చప్పున నవల మూసి మెట్ల వంక చూశాను. ఘల్లు ఘల్లుమని కాలి అందెల రవళి... దాన్ననుసరించి పదహారేళ్ళ

"నువ్వు ఇంకొంచెం కష్టపడి చదివితే తప్పక వచ్చేది. ఈసారి గట్టిగా ట్రై చెయ్" అన్నాను.

"అసలు మెడిసిన్ చేరటం నా కిష్టంలేదు: జువాలజీలో ఫ్రాగ్స్‌ని కోస్తుంటేనే కంపరం వేసేది. ఆ శవాలని కోయటం అదంతా నా వల్ల కాదు బాబూ" నవ్వేసింది.

* * *

నాకు ఫైనలియర్ ఎగ్జామ్స్ అయిపోయాయి ఊరికి బయల్దేరేముందు సామానంతా సర్దుకొంటుంటే మనసులో ఏదో దిగులు. కళ్ళముందు అవంతే మెదుల్తూంది. నేను నిజంగా ఆమెని ప్రేమిస్తున్నానా? లేక ఇదంతా ఇన్‌ఫాచ్యుయేషనేనా?

ఇంతలో అవంతి పైకొచ్చింది. ఎప్పటిలాగే గుండెలు ఆనందంతో నిండేలా గజ్జెల శబ్దం... దాని వెనుకే తను.

"ఇప్పుడే వెళ్తున్నావా?" అడిగింది తలుపుకాను కొని.

"చీకటి పడుతోంది కదా. రేపుదయం వెళ్తాను" అన్నాను పుస్తకాలు ప్యాక్ చేస్తూ.

జడ చివర్లని వేలికి చుట్టుకుంటూ కాస్సేపు మౌనంగా వుండిపోయింది.

"తరువాతేం చేద్దామనుకొంటున్నావ్?"

"ఏదైనా జాబ్‌లో చేరాలనుంది నాకు. నాన్నగారేమో ఎమ్మెస్సీ చేయమంటున్నారు."

"మళ్ళీ ఇక్కడికి రావు కదూ?" ఆమె మాటల్లో దిగులు.

అంత బాధలోనూ నాకు ఆనందం అనిపించింది – నేను వెళ్ళిపోతుంటే ఆమెకి దిగులుగా వున్నందుకు.

సామాను సర్దటం ఆపి బయటికి వచ్చాను. ఇద్దరం పిట్టగోడ కానుకొని నించున్నాం. చీకట్లు ముసురుకొంటున్నాయప్పుడే. డాబా మీదికి వాలిన కొబ్బరాకులు గాలికి వూగుతున్నాయి.

తలెత్తి ఆమె వైపు చూశాను. ఆమె నా వైపు చూస్తూండటం కనిపించింది. చప్పున ఆమె చేతిని అందుకొన్నాను. ఆమె అభ్యంతరపెట్టలేదు. ఆమె చేతిని అపురూపంగా రెండు చేతుల్తో పట్టుకొని వుండిపోయాము. ఆమె మౌనంగా ఎటో చూస్తోంది. మనసులోని భావాన్ని మాటలకన్నా మౌనమే బాగా కమ్యూనికేట్ చేయగలదనిపించింది నాకా క్షణంలో.

"అవంతీ! నన్ను మర్చిపోవు కదూ!" అడిగాను.

అడ్డంగా తలూపింది.

ఎడంగా నించుని వున్నా ఆమె సామీప్యంలో నా గుండె కొట్టుకోవటం నాకే తెలుస్తోంది. నా వంట్లో రక్తం వడివడిగా ప్రవహిస్తోంది. చేతులు సన్నగా కంపించసాగాయి.

ఆమె వైపు తదేకంగా చూశాను.

ఆ వెన్నెల వెలుగులో ఆమె బుగ్గలు ఎరుపెక్కటం తెలుస్తూంది. కొబ్బరాకుల్లోంచి వెన్నెల జాలువారి ఆమెని నిలువెల్లా ముంచుతోంది. ఆ వెన్నెల సోనల్లో స్నానం చేస్తూన్న ఆమె పెదవులు అదరటం స్పష్టంగా కన్పిస్తూంది.

ఒక అడుగు ముందుకేసి ఆమెకి మరింత దగ్గరయ్యాను.

అప్పుడే ఆకారం సంతరించుకొంటూన్న ఆమె ఎద నా ఛాతికి మృదువుగా తగిలింది.

వళ్ళు జలదరించింది.

నా వంట్లో ఏదో ప్రకంపనలు మొదలయ్యాయి. రక్తం వడిగా ప్రవహిస్తున్న అనుభూతి కలుగుతూంది. తియ్యగా, హాయిగా, మత్తెక్కించే ఓ అనుభూతి తరంగం నన్ను నిలువెల్లా ముంచెత్తింది.

చప్పున ముందుకి వంగాను.

ఆమె లేత పెదవుల ఎరుపుదనం మీద వెన్నెల కిరణం పడి పరావర్తనం చెందుతూంది. ఆ వెన్నెల వెలుగులో ఆమె పెదాల తడి మెరుస్తూంది.

నా చేతి మీద ఆమె చేయి బిగుసుకొంది.

తమకమో, తన్మయత్వమో ఆమె కళ్ళు మూసుకొంది.

నా పెదాలతో ఆమె పెదాలనందుకొని మృదువుగా వొత్తాను.

ఆనందపు తరంగాలు ఉవ్వెత్తున చెలరేగి మనసు తీరాన్ని ఢీకొంటున్నాయి. శరీరం గాల్లో తేలిపోతున్నట్లు వుంది.

అమృతం ఏమోగానీ, అధరామృతం రుచి ఆ క్షణంలో తెలిసింది.

మనసులో ఇదివరకటి తన్మయత్వం పోయి కోర్కె బుసలు కొట్టింది.

ఆమె వెనక్కి జరిగింది.

కాంక్షతో ముందుకి వంగాను.

"ప్లీజ్" అంది.

ఇంతలో "అవంతీ!" అని కింది నుంచి శాస్త్రిగారి పిలుపు.

దిగి వెళ్ళిపోయింది. ఆమె మిగిల్చిన అనుభూతి వెల్లువలో మునిగితేలుతూ అలాగే వుండిపోయాను.

... ...

నేను వెళ్తుంటే శాస్త్రి దంపతులు చాలా బాధపడ్డారు. "అప్పుడప్పుడూ వచ్చి కనిపిస్తూండు బాబూ" అన్నారు.

"తప్పకుండా వస్తుంటానండీ!" అన్నాను వారితో.

అవంతి వరండాలో నించుని చూస్తూ వుంది. కళ్ళతోనే చెప్పాను వెళ్ళొస్తానని.

* * *

ఆ తరువాత వారిని చూడటానికి వీలుకాలేదు. హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ కంపెనీలో జాబ్ దొరికింది. దాన్లో జాయినయ్యాను. మళ్ళీ ఇన్నాళ్ళకి, ఎనిమిది సంవత్సరాల తర్వాత వాళ్ళని – ముఖ్యంగా అవంతిని – చూడబోతున్నాను.

అవంతి ఇప్పుడెలా వుందో?

ఎదిగీ ఎదగని వయసులో ఆకర్షణనే ప్రేమ అని గట్టిగా నమ్మే ఆ రోజుల్ని తలుచుకొంటే నవ్వొస్తూంది ఇప్పుడు.

అయినా నా కెందుకో గట్టి నమ్మకం – అవంతి మనసులో ఏ మూలో నా మీద అప్పటి సాఫ్ట్ కార్నర్ అలాగే వుంటుందని!

గేటు తెరుచుకొని లోపలికి వెళ్తూ అవంతి కోసం కళ్ళతో గాలించాను – ఒకవేళ పెళ్ళయినా సంక్రాంతికి పుట్టింటికి వచ్చుంటుందన్న ఆశతో.

శాస్త్రిగారు తలెత్తి చూశారు. నన్ను పోల్చుకోలేకపోయారు.

"నేనండీ... కుమార్‌ని!"

"నువ్వా బాబూ? ఎలా వున్నావు? ఎప్పుడొచ్చావు? ఏం చేస్తున్నావు?" ప్రశ్న మీద ప్రశ్న సంధిస్తూ, లోపలికి తలపెట్టి "అన్నపూర్ణా! బయటికి రా! కుమార్ వొచ్చాడు" అంటూ కేక పెట్టాడు.

పెరట్లోంచి వడివడిగా వచ్చిందామె.

"కులాసావా బాబూ! అమ్మా నాన్నా బావున్నారా?" అడిగింది ఆప్యాయంగా.

"లోపలికి తీసుకెళ్ళవే! బయటే నించోబెట్టి మాట్లాడేస్తున్నావ్" ఆప్యాయంగా విసుక్కున్నారాయన.

"లోపలికి రా బాబూ! చేతిలో సూట్ కేసేమీ లేదేం?"

"క్లోక్ రూమ్‌లో పెట్టి వొచ్చానండీ!"

"అదేం బాబూ? ఇక్కడికి తీసుకురాలేకపోయావా? మేం పరాయి వాళ్ళమనేగా?"

"అబ్బే అదేం కాదండీ! అక్కగారి వూరెళ్తూ దార్లో దిగాను. చేతిలో సూట్‌కేసెందుకులెమ్మని అక్కడే పడేసి వొచ్చాను"

ఆమెతో మాట్లాడుతూ లోపలికి తొంగిచూశాను. అవంతి కన్పించలేదు.

"కూర్చోబాబూ! అన్నట్టు అవంతి కూడా పండక్కి వొచ్చింది. స్నానం చేస్తున్నట్టుంది" ఆమె చెప్పింది నేను అడిగేలోపు.

"అవంతికి పెళ్ళయిందాండీ?" అడిగాను కుర్చీలో కూర్చుంటూ.

"అయింది బాబూ! మూడేళ్ళవుతోంది. నీ అడ్రస్ తెలీక ఇన్విటేషన్ పంపలేదు."

"అవంతికి పిల్లలా అండీ?" అడిగాను – నేను ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నానని ఆవిడెక్కడ అనుకొంటుందోనని మనసులో భయపడ్తూనే!

"ఇంకా లేరు బాబూ!"

ఇంతలో అవంతి లోపలికొచ్చింది.

తలస్నానం చేసి జుట్టు వొదులుగా ముడి వేసుకొంది. తల ఇంకా తడారలేదు. ఇస్త్రీ చేసిన తెల్లటి కాటన్ చీరలో నిండుగా కన్పిస్తూంది. మెడలో బంగారు గొలుసు, దాని చివర మంగళ సూత్రం పచ్చగా మెరుస్తున్నాయి. ఆమె అందం ఏ మాత్రం తగ్గలేదు. అయితే అప్పటిలా చిలిపిదనమూ, అమాయకత్వమూ లేవు. నిండు గోదారిలా వుందామె.

"బావున్నావా కుమార్? ఎప్పుడొచ్చావు" లాంటి కుశల ప్రశ్నలయ్యాక అన్నపూర్ణమ్మగారు లోపలికి వెళ్ళింది పనిచేసుకోవటానికి.

ఏం మాట్లాడాలో తెలియక "బావున్నారా?" అన్నాను.

"ఆ పిలుపేంటి కొత్తగా!" నవ్వింది – గోదారి గలగలలా.

"పైన నా గది అలాగే వుందా?"

ప్రాయమున్న అపరంజి బొమ్మలాంటి యువతి మెట్లెక్కి పైకి వచ్చింది.

అప్పటి వరకూ యథాలాపంగా పైకి వస్తున్నదల్లా, నన్ను చూసి చప్పున వెనుదిరిగింది. నేను సంభ్రమంతో ఆమె వైపే చూస్తూండగా వడివడిగా కిందికి వెళ్ళిపోయింది.

తరువాత మెస్‌కి వెళ్ళేటప్పుడు ఇంటిలోపలికి తొంగి చూశాను. వరండాలో శాస్త్రిగారు ఏదో పుస్తకం చదువుకొంటూ కన్పించారు. మరోవైపు అన్నపూర్ణమ్మగారు ఏదో అల్లుతూ కన్పించారు. ఆ అమ్మాయి కన్పించలేదు.

భోంచేసి వచ్చాక మెట్టెక్కుతూ యథాలాపంగా తొంగిచూశాను. ఆ అమ్మాయి వరండాలో కూర్చుని ఏదో నోట్సు రాసుకుంటూ కన్పించింది. దాంతో పైకెళ్ళే ప్రయత్నం మానుకొని, కిందికి దిగివచ్చి,

"శాస్త్రిగారున్నారాండీ?" అనడిగాను ఆమెని.

ఆమె కళ్ళు పైకెత్తి చూసింది. పుస్తకం లోంచి తలెత్తకుండానే అలవోకగా కనురెప్పలు పైకెత్తి చూస్తూంటే - ఆ భంగిమలో ఆమె ఎంతో అందంగా కనిపించింది. ఆ అమ్మాయికి అంత అందమైన కళ్ళు ఇచ్చిన దేవుడ్ని ఆ క్షణంలో శుభాభినందించాలనిపించింది.

"ఉన్నారు. కూర్చోండి" అని నాతో చెప్పి, లోపలికి చూసి "నాన్నగారూ" అని పిల్చింది. వయొలిన్ తీగెల మీద కమానుతో చేయి తిరిగిన సంగీతకారుడు సుతారంగా మీటితే రాలిపడ్డ సంగీతరవళిలా వుందామె కంఠం. ఆ క్షణంలో లతామంగేష్కర్ కూడా ఈ అమ్మాయి ముందు దిగదుడుపే అనిపించింది.

ఇంతలో శాస్త్రిగారు బయటకొచ్చి, "నువ్వా బాబూ! కూర్చో" అని, ఆమె వైపు తిరిగి, "నేను చెప్పానే కుమార్ అని... ఈ అబ్బాయే. డాబా మీది గదిలో వుంటున్నాడు. వీళ్ళ నాన్నగారూ, నేనూ స్నేహితులం" అని నన్ను పరిచయం చేసి, "తను మా అమ్మాయి. పేరు అవంతి. మా అన్నగారి వూరు వెళ్ళి వుండి ఇవాళే తిరిగి వచ్చింది" అన్నారు నాతో.

... ...

అప్పుడప్పుడే ఓణీలేయటం మొదలుపెట్టిందేమో ఆ దుస్తుల్లో చూడముచ్చటగా వుండేది అవంతి.

ఆ రోజు నుంచి ప్రతి సాయంత్రం అవంతిని గమనించటం నా దినచర్యలో ఓ భాగమైపోయింది. మేడ మీద పిట్టగోడ కానుకొని ఇంటి వెనుక పెరట్లోకి చూస్తే ఏదో ఒక పనిజేసుకుంటూ కనిపించేది.

నడుస్తున్నప్పుడు లయబద్ధంగా వినిపించే అందెల రవళితో, వొయ్యారంగా అటూ ఇటూ వూగే వాల్జడతో మనోహరంగా వుండేదా అమ్మాయి.

వారం రోజుల వరకూ అవంతితో మాట్లాడే అవకాశం రాలేదు నాకు. ఎప్పుడైనా ఎదురుపడితే మౌనంగా పక్కకి తప్పుకొనిపోయేది. అది గర్వమో, స్త్రీ సహజమైన బిడియమో లేక ఆ అమ్మాయి స్వభావమో అర్థంకాలేదు.

వారం రోజుల తర్వాత ఓ సాయంత్రం తనే పైకొచ్చింది. ఆమె రావటం చూసి కొంచెం ఆశ్చర్యపోయాను.

కుర్చీలోంచి లేచి చిరునవ్వుతో "రండి... రండి" అంటూ ఆహ్వానించాను. ముంగురులు స్వేచ్ఛగా కదుల్తున్నాయి. చిలకాకుపచ్చ ఓణీలో, మేచింగ్ బ్లౌజుతో చాలా అందంగా వుంది. అసలే ఎర్రటి మేనిఛాయ అవటాన ఆమె ధరించిన పచ్చటి దుస్తులలో మరింత ప్రకాశవంతంగా కన్పిస్తోంది. నున్నటి చెక్కిళ్ళు, లేత గులాబీ రంగు పెదవులు, ఆమె మాట్లాడుతున్నప్పుడు తమాషాగా కదిలే చెవులకున్న జూకాలు - ఆమెనలాగే చూస్తూ వుండిపోవాలనిపించింది.

"ఏమండోయ్ కుమార్‌గారూ..." అన్న ఆమె పిలుపుతో వాస్తవంలోకొచ్చాను.

నా చేతిలోని నవల వంక చూసి "ఇంగ్లీషు నవలా?" అంది.

"అవును. అదర్ సైడ్ ఆఫ్ మిడ్ నైట్... చాలా బావుంటుంది."

"సిడ్నీ షెల్డాన్ కదూ?'

"అవును. మీరు చదివారా?"

"లేదు. మా పెదనాన్న చదువుతుంటే చూశాను."

ఆమె నించునే వుండటం చూసి, "అయామ్ సారీ. మిమ్మల్ని నించోబెట్టి మాట్లాడేస్తున్నాను. కుర్చీలో కూర్చోండి" అన్నాను.

"ఫర్వాలేదులెండి. అన్నట్టు మీ దగ్గర చాలా బుక్స్ వున్నాయటగా. నాన్నగారు చెప్పారు."

"మీకు కావాలా?"

తలూపింది.

"లోపలికి వెళ్దాం రండి. చూద్దురుగానీ" రూంలోకి నడిచాను. నా వెంటే లోపలికి వొచ్చింది

లైటూ, ఫ్యానూ వేసి "అలా కూర్చోండి" అన్నాను. కుర్చీలో కూర్చుంది.

రేక్‌లోంచి పాత వీక్లీలు, నాల్గయిదు నవల్స్ తీసి ఆమె ముందు వేసి "తీసుకోండి" అన్నాను.

"ఇంగ్లీషు నవలలు చదవటం నా వల్ల కాదు బాబూ. తెలుగువి వుంటే ఇవ్వండి" అంది.

వెతికి, రెండు తెలుగు నవలలుంటే తీసిచ్చాను.

"చాలా థాంక్సండీ. వెళ్ళొస్తాను" పైకి లేచింది.

'కాస్సేపు వుండి వెళ్ళొచ్చుగా' అందామనుకొని ఆగిపోయాను - ఆమె ఎలా అర్థంచేసుకొంటుందో అని.

మృదుమధురంగా గజ్జెల శబ్దం చేస్తూ, విలాసంగా నడుచుకొని వెళ్ళిపోయింది.

ఆ తరువాత చాలాసార్లు వచ్చిందామె.

మొదట్లో తనక్కావల్సిన బుక్స్ తీసుకొని వెళ్ళిపోయేది. తరువాత్తరువాత కాస్సేపు అవీ ఇవీ మాట్లాడి వెళ్ళసాగింది. ఆమె జూనియర్ ఇంటర్ చదువుతోందని మాటల మధ్య తెలిసింది. బైపిసి గ్రూప్.

"డాక్టర్ కావాలనుకొంటున్నారా?" అడిగాను.

"అబ్బే అలాంటిదేం లేదు. ఆ మాటకొస్తే చదువులో నేను అంతంతమాత్రమే" అంది నవ్వుతూ.

"మరి బైపిసీ ఎందుకు తీసుకొన్నారు?"

కాస్సేపు ఆలోచించి, భుజాలు పైకిలేపి, పెదవి మెలిపెట్టి, కళ్ళు పెద్దవి చేసి చూస్తూ, "ఏమో!" అంది.

ఆ భంగిమని చాలా కాలం మర్చిపోలేకపోయాను నేను.

ఆ అమ్మాయిలో నన్ను ఎక్కువ ఆకట్టుకొన్నది - ఆమె కళ్ళు!

ఒకసారి నిర్మలంగా నవ్వుతున్నట్లుండే ఆ కళ్ళు మరొకసారి కొంటెగా నవ్వుతుంటాయి. ఓ క్షణంలో అమాయకత్వాన్ని నింపుకున్న ఆ కళ్ళు, మరో క్షణంలో చిలిపితనాన్ని సంతరించుకొంటాయి.

అసలే పెద్ద కళ్ళు కావటాన ఆమె కళ్ళలో ఎలాంటి భావమైనా ప్రస్ఫుటంగా కన్పించేది.

"ఇంత అందమైన కళ్ళని నా జీవితంలో ఇంతవరకూ చూడలేదు" - అని డైరీలో రాసుకున్నానో రోజు.

... ...

"నాయనా కుమార్! నువ్వో సహాయం చేయాలి బాబూ" అన్నారు శాస్త్రిగారు ఓ రోజు.

"ఏమిటో చెప్పండి" అన్నాను.

"మా అమ్మాయి ఇంగ్లీషులో పూర్. నువ్వు శ్రమగా భావించకపోతే రోజూ ఓ అరగంట దానికి గ్రామర్ చెప్పరాదూ."

ఆనందంతో ఎగిరిగంతేయాలనిపించింది నాకు.,

"ట్యూషన్ పెట్టిద్దామనుకొన్నాను. ఇప్పటికే సైన్సు సబ్జెక్టులకి ట్యూషన్ తీసుకొంటూంది. మళ్ళీ ఇంగ్లీషుక్కూడా అంటే టైమ్ చాలదు" చెప్తున్నారాయన.

"దాందేముందిలెండి. నాకు తెలిసినంతవరకూ నేను చెప్తాను" అన్నాను ఆనందాన్ని దాచుకోవటానికి ప్రయత్నం చేస్తూ.

ఆ రోజు నుంచీ రోజూ సాయంత్రం ఓ అరగంట అవంతికి ఇంగ్లీషు గ్రామర్ చెప్పేవాడిని మేడ మీద. తను కిందనుంచి చాప తీసుకొస్తుంది. ఇద్దరం దాని మీద కూర్చునేవాళ్ళం - మధ్యలో పుస్తకాలు వేసుకొని.

నేను ఇంగ్లీషులో అంత ఎఫిషియెంట్ కాకపోయినా, జూనియర్ ఇంటరే కాబట్టి అవంతికి టీచ్ చేయటం కష్టమనిపించలేదు.

ఒక్కోసారి చెప్తూ చెప్తూ ఆమె వంకే తదేకంగా చూసుండిపోయేవాడిని. మధ్యలో తను తలెత్తి పైకి చూస్తే మా చూపులు కలుసుకొనేవి. అవంతి చప్పున తల దించుకొంటుంది. ఆమె కళ్ళు సునుసిగ్గుతో మెరవటం నాకు స్పష్టంగా కన్పించేది.

పరాయి అమ్మాయితో అంత క్లోజ్‌గా మూవ్ కావటం అదే ప్రథమం కాబట్టి నాకా అనుభవం వింతగా అన్పించేది. టీనేజ్ కావటం వల్లనేమో హాయిగొలిపే మధురానుభూతి మనసుని గిలిగింతలు పెట్టేది.

రెండు సంవత్సరాలు అలా గడిచిపోయాయి. విజయవాడకొచ్చిన కొత్తలో ఒక్కో సంవత్సరం ఒక్కో యుగంలా గడపాలేమోనని భయపడ్డాను. కానీ ఇప్పుడు రెండు సంవత్సరాలు రెండు క్షణాల్లా గడిచిపోయాయి - థాంక్స్ టు అవంతి.

అవంతి ఇంటర్ సెకండ్ క్లాసులో పాసయింది. వాళ్ళ నాన్నగారు ఆమె కిష్టంలేకపోయినా మెడికల్ ఎంట్రన్స్ రాయించారు. ర్యాంక్ రాలేదు.

"రాదని నాకు ముందే తెలుసు" అంది అవంతి నవ్వుతూ.

"అల్లాగే వుంది. నువ్వెళ్ళాక ఎవరికీ అద్దెకివ్వ లేదు. చూస్తావా?"

తలూపాను.

"రా వెళ్దాం" మెట్ల మీదికి దారితీసింది.

వెనకే నడిచాను.

మంచుతెరల్ని కరిగిస్తూ నీరెండ మెల్లగా పరుచు కొంటూంది.

నా గది అలాగే వుంది. ఏ మాత్రం మారలేదు.

గది చూశాక బయటకొచ్చి పిట్టగోడకానుకొని నించున్నాం.

డాబానానుకొని కొబ్బరి చెట్టు అలాగే వుంది. కొబ్బరాకుల సందుల్లోంచి నీరెండ అవంతి మీద పడుతోంది. ఆ నీరెండలో పచ్చటి ఆమె శరీరం మరింత ప్రకాశవంతంగా మెరుస్తూంది.

అదేచోట నించుని ఎనిమిదేళ్ళ క్రితం నేను పొందిన అనుభవం నా కిప్పటికీ గుర్తుంది - అవంతికా సంఘటన ఇంకా గుర్తుందా?

తలెత్తి ఆమె వంక చూశాను.

ఆమె నుదుటి మీద సిందూరం ఎండలో ఎర్రగా మెరుస్తూంది.

స్త్రీ జీవితాన్ని గోదారితో పోల్చి ఎవరో రాసిన భావం గుర్తొచ్చింది నాకు ఆమెని చూస్తూంటే. అప్పటివరకూ కొండకోనల్లో స్వేచ్ఛగా పరుగులు తీసిన పిల్ల కాలువ మైదానంలోకి రాగానే విశాలమైన గోదారిగా మారి ప్రవహించినట్లు, పెళ్ళికి ముందు అల్లరిగా ఆడుతూ పాడుతూ గడిపేసిన కన్నెపిల్ల పెళ్ళికాగానే గంభీరత్వాన్ని సంతరించు కొంటుందట!

ఇప్పుడు అవంతిలో ఆ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది.

"ఏమిటలా చూస్తున్నావ్?" నవ్వింది అవంతి.

ఆమె నవ్వులో మునుపటి చిలిపితనం లేదు.

ఎవరికో అర్ధాంగి అయిన ఆ గృహిణికి, ఎప్పుడో ఎనిమిదేళ్ళ క్రితం ఎదిగీ ఎదగని వయసులో, యవ్వన ప్రాంగణంలోకి అడుగుపెడుతున్న తొలి దినాలలో నేను దొంగిలించిన తొలి ముద్దు గురించి గుర్తుచేయాలనిపించలేదు.

"ఏమిటీ ఏం మాట్లాడవు?" చేయి పట్టుకొని వూపింది అవంతి.

"ఏం లేదు. పద"

మెట్లు దిగి వచ్చాం.

"ఇక నేను వెళ్తానండీ" చెప్పాను శాస్త్రిగారితో.

"అదేం నాయనా? అప్పుడే వెళ్ళకపోతేనేం... రెండు దినాలుండి వెళ్దువుగానీ" అన్నారాయన.

"ఇప్పుడే వెళ్ళకపోతేనేం కుమార్? సాయంత్రం మావారొస్తారు. పరిచయం చేస్తాను. రేపు వెళ్ళొచ్చు" అంది అవంతి.

"నాకు అర్జెంటు పనులున్నాయి. ఈసారి వొచ్చినప్పుడు వుంటాన్లే"

వాళ్ళ దగ్గర వీడ్కోలు తీసుకుని బయటికి నడిచాను. గేటు దగ్గరికి వచ్చి ఆగి వెనక్కి తిరిగి చూశాను.

అవంతి చిరునవ్వు నవ్వుతూ చేయి వూపింది.

కళ్ళతో వెళ్ళొస్తానని చెప్పటానికి ఆమె మునుపటి అవంతి కాదు. తల వొంచుకొని ముందుకి నడిచాను. ●


# CALL INDIA FOR 59¢ / MIN

ANYTIME 24 HRS. / DAY - 7 DAYS / WK.

| Country | ¢/minute | Country | ¢/minute |
|---|---|---|---|
| Australia | 49 | Japan | 59 |
| Canada | 29 | Singapore | 59 |
| Hong Kong | 59 | UK | 39 |
| Bahamas | 59 | Norway | 59 |
| France | 59 | Switzerland | 59 |

(Minimum Purchase $100 & $5 Processing fee = 170 Minutes to India)

**No** Activation Fees
**No** Added Surcharge
**No** Switching Present Carrier
**No** Monthly Fees
**No** Fine Print
**No** Minimum Usage Required

**SEND YOUR CHECK OR MONEY ORDER TO:**

U.S. Universal INC.
N5152 Summit Drive
Fond du Lac, WI 54935

1-800-929-9996
Tel: 414-929-8696
Fax: 414-922-7024

Laxman Kailas, President

**DOMESTIC LONG DISTANCE LOW RATE CARDS ALSO AVAILABLE**



# VIJAYA CORALS

**CORALS/PINK CORALS, JADES, PEARLS**

***AMERICAN DIAMONDS, RUBIES, SAFFIRES, EMERALDS***
***TURQUOISE, TIGER EYE, HEMATITE, GARNETS***
**CORAL ROSES, JADE LEAVES**
**GRADUATED CULTURED PEARL NECKLACES**
***OTHER COSTUME JEWELRY***

**AT DISCOUNT PRICES**

**CALL VIJAYA**
**BY APPOINTMENT ONLY**
**MAIL ORDERS ACCEPTED**
**(718) 523-4022**

# వర్ధిల్లు మహాకవీ వర్ధిల్లు!

-ఓగేటి ఇందిరాదేవి, Hyderabad A.P.

'మహాకవి సంస్మరణ సభ' అని పేపర్లో చూసి అదే పనిగా గుర్తుపెట్టుకొని, భార్య ఆరోజు సినిమా కెళ్దామని గొడవ చేసినా అది వాయిదా వేసి, సభకి వెళ్ళాడు రాజారాం. యధాప్రకారం గంట ఆలస్యంగా సభ మొదలైంది. హాల్లో మొత్తంమీద పాతికమంది ఉన్నారేమో అందులో వక్తల స్థానంలో సుమారు పదిమంది ఉన్నారు. మిగతా వారిలో కొందరు అటువైపు రోడ్డుమీద వెళ్తూ ఏదో బ్యానర్ ఉందే అని చూడ్డానికి వచ్చారట. వక్తల్లో ఒక మాజీ మంత్రిగారు, ఒక ఛోటా నాయకుడు, కాస్త పేరున్న ఒ తెలుగు కవీ కూడా ఉన్నారు.

మొదట ప్రార్థన అన్నారు. జుట్టు బాగా పెంచుకున్న ఒక యువకుడు స్టేటిమీదకొచ్చి ఒక పద్యం, ఒక పాటా పాడాడు. పద్యం నిండా అపశబ్దాలు, పాటనిండా అపశృతులూ ప్రార్థన అవంగానే అంతా చప్పట్లు కొట్టారు. ప్రార్థన, దేశభక్తి గీతం అయ్యాక చప్పట్లు కొట్టకూడదని సహజంగానే ఎవరికీ తెలీలేదు.

తర్వాత మహాకవి పటానికి పూలదండవేసి జ్యోతిని వెలిగించారు. అద్యక్షుడుగా మాజీమంత్రిగారు తొలిపలుకులు ప్రారంభించారు. ఎన్ని పలుకులు అవుతున్నా ఉపన్యాసం పూర్తి కావట్లేదు. నిర్వాహకుడి మదిలో ఏదో గొణిగాడు. ఒక ఆయన వచ్చి, ఆ మంత్రిగారి చెవిలో రిక్వెస్ట్ చేశాడు. 'ఉపోద్ఘాతమే బంగాలాకాతమంత అయితందని మీరు బయపడుతున్నారా ఏంది, గట్లేం లేదు. ఇదుగో గిప్పుడే అయిపోజేత్తన్నాను. వీల్లేదు గిప్పుడు గీడ కూసున్న మనమగా కవులు మాట్టాడతారు!' అని మాజీ మంత్రిగారు కూర్చున్నారు.

ఇంటావిడ కామెడి సినిమా కెళ్దామని సరదాపడింది. తనను ఈ సభకు తీసుకొస్తే సరిపోయేది అనుకున్నాడు రాజారాం.

తర్వాత పేరున్న కవిగారి ఉపన్యాసం ప్రారంభమైంది. గౌరవనీయులూ, ప్రియమిత్రులూ, సాహిత్యాభిమాన ధురందరులూ అయిన మంత్రిగారికీ, ఫలానా ఫలానా మిగతావారికీ, సదస్యులకీ నమస్కారాలూ అని మొదలు పెట్టగానే మతిపోయింది రాజారాంకి. అయితే ఇందాకటి మంత్రిగారికి సాహిత్యాభిలాష కద్దు అన్నమాట, వహ్వా...అనుకున్నాడు. ఈ కవిగారైనా మహాకవి సంస్మరణ చేస్తాడేమో అని ఎదురు చూస్తూ వింటున్నాడు రాజారాం. ఉపన్యాసమంతా మంత్రిగారిని ఛోటా నాయకుడిని, ప్రభుత్వాన్ని పొగుడుతూ మధ్యలో ఒకసారి మటుకు మహాకవి పేరు చెప్పాడు.

తర్వాత ఛోటానాయకుడిగార్ని మాట్లాడమన్నారు. ఆయన కూడా యధాశక్తిగా మంత్రిగారిని స్టేజ్ మీద వున్న కవిగారిని పొగిడి చివర్లో నన్నీ సభకి పిలిచేటట్లు చేసిన మహాకవిని తలుచుకుంటున్నాను అని కూర్చున్నాడు.

ఇప్పుడిప్పుడే పద్యాలు రాయటం నేర్చుకుంటున్న ఒక కుర్రవాడు మాట్లాడడానికి లేచాడు. తనసలు ఈ పద్యాలు రాయటం ఎందుకు మొదలు పెట్టాడో గణాలూ, యతిప్రాసలూ అన్ని ఎంత కష్టపడి నేర్చుకున్నాడో చెప్పి, నాలుగు తప్పులతో ఒక పద్యం చొప్పున కాసిని పద్యాలు చదివాడు.

ఒకాయన లేచి 'ఈ కుర్రాడికి ఉజ్వల భవిష్యత్తు ఉన్నది. మొదట్లో తడుముకుంటూ తప్పులతో పద్యాలు రాసిన వాళ్ళకే మంచి అనుభవం వస్తుందని తను కూడా అలా నేర్చుకుంటూ పైకొచ్చిన వ్యక్తేనని చెప్పి, తర్వాత ఎంతో భయభక్తులతో 'మా మంత్రిగారు వచ్చే ఎలక్షన్లలో గెలిచి మళ్ళీ మంత్రిగారై సాహిత్యాన్ని, కవుల్ని ఉద్ధరిస్తే తప్ప గత్యంతరం లేదు' అన్నాడు. అలాగే ఛోటా నాయకుణ్ణి కూడా బాగా శ్లాఘించాడు.

ఆమైకు గట్టిగా పట్టుకొని వదలడేం, అటూ ఇటూ ఊగుతాడెందుకు. టైమ్‌సెన్స్ లేనే లేదేం అని చిరాకు పడిపోయాడు రాజారాం. మహాకవి ఫొటో ముందు దీపం ఆరిపోయింది. సగం మంది వెళ్ళిపోయారు. రాజారాంకే కాదు వేదిక మీద ఉన్నవాళ్ళలో చాలామందికి ఆవలింతలు వస్తున్నాయి. రెండుగంటల్నించి ఏం వింటున్నాడో ఎందుకు వింటున్నాడో తెలీకుండా అయోమయంగా ఉంది రాజారాంకు. ఎవరి సంస్మరణ కోసమైతే సభ ఉద్దేశింపబడిందో, ఎవరి పద్యాలు ఆంధ్రప్రదేశ్ ఆబాలగోపాలానికి సంవిదితమో, ఎవరు దేశభక్తాగ్రణ్యుడో, ఎవరి శీలం అత్యంత స్వచ్ఛతరమో, ఎవరు నీతి నిజాయితీలకు కట్టుబడి బతికినన్నాళ్ళూ బీదరికంతో నానా అగచాట్లూ పడ్డారో ఆ మహాకవి ప్రసక్తి ఒకటి రెండుసార్లు తప్ప రాలేదు. భగవంతుడా ఇదేం దుస్థితి ఆంధ్ర భాషకీ, సుకవులకీ! అనుకునేంతలో ఆశుకవిట ఒకాయన లేచి ఇందాకటాయన చేతిలో నుంచి మైకు లాక్కున్నంత పనిచేసి అయ్యా, నేను కాసేపే మాట్లాడతాను, నేనేం మైకాసురుణ్ణి కాదు భయపడకండి అని ప్రారంభించాడు.

ఈయనన్నా బాగా మాట్లాడతాడేమోనని ఆశగా ఎదురు చూడసాగాడు రాజారాం. భారతదేశంతో సుదామయోక్తులతో రాసే ఆయన ఈ మహాకవి అని నాకు నిన్నరాత్రే తెలిసింది. ఇంతకుముందు తెలవలేదు. ఎందుకంటే ఇదివరకు నేను ఆయన పుస్తకాలేం చదవలేదు. రాత్రే మొదటిసారి చదివిన అబ్బో ఎంత పెద్ద బుక్కో! ఇందులో కొన్ని మాటలు ఎంత బాగా రాశాడో మహాకవి. అయి మీకు చెప్తాఉండాం, కాస్త శరధగా వినండి అని మొదలు పెట్టాడు.

చివాల్న లేచాడు రాజారాం. బయటికొస్తే ఒక్క ఆటో లేదు. స్కూటర్ ట్రబులిస్తే మెకానిక్‌కి ఇచ్చాడు. ఈ మారుమూల హాల్లో అర్థరాత్రి దాకా ఈ మీటింగేమిటీ. కూచుని కూచుని కాళ్ళు పట్టేశాయి. నడవలేకపోతున్నాడు. పనికొచ్చే మాట ఒకరైనా, ఒక్కటైనా మాట్లాడారా? తెలుగు సరిగ్గా ఉచ్ఛరించటానికి కూడా రాని వారా కవులు! తెలుగు ప్రజల నేతలు! యాభైఏళ్ళపాటు దేశమంతా మారుమ్రోగిన గ్రంధాలు రాసిన మహాకవి మరణిస్తే సంస్మరణ చేసే విధానం ఇదా! ఇంతకంటే నిర్దుష్టంగా, సలక్షణంగా మాట్లాడేవారు లేరా! దేశం గొడ్డపోయిందా! తమ స్వార్థానికై నాయకులను మంచి చేసుకోవడానికి ఇదే అదననుకొనే అవకాశవాదులూ, ఆయన పుస్తకాలు ఇంతవరకు చదవని అజ్ఞా నులూ, అందచందాల తెలుగు భాషని ఆరాధించే గుణంలేని అవిద్యావంతులూ, అయ్యో వీళ్లా మహాకవి సంస్మరణ సభలో వక్తలు తల్లీ! తెలుగు భారతీ! ఎంత ఖర్మ పట్టిందమ్మా నీకు?....ఇలా ఆలోచించుకుంటూ మొయిన్ రోడ్డు మీదకి వచ్చేశాడు రాజారాం. ఆటో కొసం చూస్తున్నాడు.

ఇంతలో వెనకనుంచి ఒకాయన వచ్చి పలకరించాడు. 'మీరూ మహాకవి సంస్మరణ సభకి వచ్చారు కదూ?' అని.

'ఔను' విసుగ్గా నిరాసక్తిగా చెప్పాడు రాజారాం. 'అదేం మీటింగండి, ఈ మధ్య చూస్తున్నాను గదా ఊళ్ళో ఒక్క మీటింగూ సరిగ్గా జరగదు. ఎంతసేపూ స్టేజి మీదవున్న అధికారులను పొగడ్డమే ఇన్ని నిముషాలు ఈ విషయం మీద, ఖచ్చితంగా వివరణాత్మకంగా మాట్లాడాలి అనే నియమం పెడితే బాగుండు. ఇలాంటి పిచ్చి

సభల వలననే మన భాష పరువు పోతున్నది. ఆ మహాకవి గురించి నాకు క్షుణ్ణంగా తెలుసు. పరిచయం కూడా ఉంది. ఆయన పద్యాలన్నీ నాకు కంఠస్థం ఎందుకంటే నేనాయన అభిమానిని. ఆయన గురించి మొత్తం చెపుతూనే పావుగంట మాట్లాడమంటే పధ్నాలుగు నిముషాల్లో ఉపన్యాసం ముగించగలను. కానీ నాబోటివారికి అవకాశం ఎవరిస్తారండి. అక్కడ పరస్పర పొగడ్తలు, ఇచ్చకాలూ మనకి రావుగదా! ఈలాంటి సభలు ఎవరు నిర్వహిస్తారో, ఎందుకు నిర్వహిస్తారో ఇప్పుడిప్పుడే అర్థమవుతోంది. నాబోటి సామాన్యుడికి ఛాన్సిస్తారా వీళ్ళు ప్చ్! అధిక విద్యావంతుల ప్రయోజకులైరి పూర్ణ శుంఠలు సాభా పూజ్యులైరి.'

ఆయన స్వచ్ఛమైన తెలుగు మాట్లాడుతుంటే వినసొంపుగా, చిరాతకు బడిన మనసుకు ఒదార్పుగా అనిపించింది రాజారాంకు. ఇట్లాంటి జిజ్ఞాసులని ఎందుకు ముందుకు రానివ్వరో ఈ సమాజంలో అనుకున్నాడు రాజారాం. మర్నాడు పేపర్లో వార్త చూశాక అవగతమైంది. మహాకవి ట్రస్టు ఏర్పాటు చేశారట కొన్ని లక్షల రూపాయలతో నిన్న సంస్మరణ సభలో మాట్లాడిన కొందరు పెద్దలు అందులో ట్రస్టీలుట. ప్రభుత్వం యూనివర్శిటీతో కలిపి వాళ్ళకి పూర్తి అధికారాలిచ్చింది. ఆ డబ్బు వినియోగం విషయంలో రిసెర్చ్ స్కాలర్సేమో నిన్న మాట్లాడిన ఆ కుర్రాళ్ళుట. ఏం చెయ్యాలో తెలీక నవ్వుకున్నాడు రాజారాం. అయితే నిన్న వార్తలో కొంతమందికి మేడలు ఏర్పడబోతున్నాయన్నమాట. జీవితమంతా అద్దెకి తీసుకున్న పెంకుటింట్లో బతికిన మహాకవి పేరు చెప్పుకోబట్టి కదా, నువ్వు పోయాక వీళ్ళకి భవనాలు వస్తాయి. అంటే గృహదాతవన్న మాట వర్ధిల్లు మహాకవీ! వర్ధిల్లు! అనుకున్నాడు చెమ్మగిల్లిన కళ్ళతో.

# చీకట్లో మెఱుపువై వెలగాలి

కారు మబ్బుల కటిక చీకట్లో తళతళలాడే మెఱుపు తీగలు
నిరాశల నిశీధాన ఆశారేఖల అంచులు
సుడిగాలి తాకిడికి చలియించవు కొండలు
పాయలుగా చీలినా సాగిపోవు సెలయేరులు ఎగసిపడే నదీనదాలు
ఆటుపోటులెన్నైనా ఆగక పరుగులిడే కెరటాలు
సాగరాల సంబరాల సంకేతాలు
ఆహారానికై సుదూరాలు బారులుగా పయనించే కొంగలు
పడినా లేస్తూ పైకిచేరు చిన్ని చీమలు
అల్లకల్లోలము లెన్నైనా గమనము మారని ధరణీమణి
నిరాశల క్రుంగిపోవు పిరికివాళ్ళకు ప్రేరణలు
సోమరులకు మేలుకొలుపులు
అడ్డంకులెన్నైనా ఆగక సాగాలనే ప్రబోధాల ప్రకృతి శక్తులు
భగవానుని బోధనోపకరణములు
గ్రహచారాల విచారాల వారిగినోళ్ళను వెక్కిరించు నిజాలు
బలహీనులమనుకుంటూ చతికిలబడి కూలబడే వాళ్ళకు కనువిప్పులు
నిర్భయాల నిబ్బరాల నిటారుగా నిలబడాలనే ఉత్తేజభరిత చరితాలు
ఆగకుండా సాగాలి
నిరాశల నిలవాలి
అవమానాల గెలవాలి
వివేకాల వెలగాలి.

– వి. సుధాకర్
Choppadandi, A.P.

# మా పాప

మా హృదయాలలో కురిపించింది పన్నీటిజల్లులు
మా మనస్సులలో పలికించింది ప్రేమానురాగాలు
తాను చేస్తుంది ఎన్నెన్నో వన్నెచిన్నెలు
చూపిస్తుంది మరెన్నో చిత్రవిచిత్రాలు.

చెబుతుంది చిన్ని చిన్ని ఊసులు
వినిపిస్తుంది కేరింతలు, బోసినవ్వులు
చందురుని మించు అందమైనది మా పాపాయి
సుమాలను మించు సున్నితమైంది మా బుజ్జాయి.

ఆరోగ్యం, ఐశ్వర్యంతో ఉండాలి మా చిన్నితల్లి
సిరిసంపదలతో తులతూగాలి మా చిట్టితల్లి
చదువుసంధ్యల్లో మేటి అవ్వాలి మా బంగారుతల్లి
ఆటపాటల్లో తోటివారిని మించాలి మా అందాలవల్లి.

–ముప్పిడి అరుణ
Machilipatnam, AP.

# మెహెరూ అని పిలువరా

మెహెరూ అని పిలువరా మనసార
మెహెరూ అని పిలువరా.. ||మెహెరూ||

ఎన్ని జన్మలనుండి ఏ తపము జేశావో
అవతార కాలమున జన్మెత్తినందుకు ||మెహెరూ|

ఇహసుఖము కొరకు పరసుఖముకొరకు
ఇహ పరాత్పరమైన మోక్షమ్ముకొరకు ||మెహెరూ||

మనసు చెడకముందు మాట పడకముందు
మెహెరూ మెహెరూ మెహెరూ మెహెరూ ||మెహెరూ||

వైద్యుడు చెయిచూచి పెదవి విరవకముందు
తల్లడిలి నీ వారు ఘొల్లనకముందే ||మెహెరూ||

యమభటులు నీ ఎదుట నిలబడకముందు
బందుగులు నినుబట్టి బయటికీడ్వకముందె ||మెహెరూ||

కలిమినంతా విడచి కలవారి విడచి
కడతేరి ఈకట్టె తగలడకముందే ||మెహెరూ||

హరెమెహెరు హరెమెహెరు హరెమెహెరు మెహెరు
హరెమెహెరు హరెమెహెరు హరెమెహెరు మెహెరు||

– మంత్రవాది శ్రీరామమూర్తి
Edison, N J.

# ఇరవయ్యవ శతాబ్దపు తెలుగు కవులు (2)

# అడుగుజాడ గురజాడది

–డా. కల్లూరి శ్యామల, New Delhi

గుత్తునా అని జాతి ముత్యాల్ గుచ్చినాడే
ఇత్తునా అని తెనుగుతల్లికి ఇచ్చినాడే భక్తితో
నవ వసంతము, నవ్యదనరమ
పాటపాడే పరభృతమ్మును ఎవరాపుదురో!

అని సమకాలీన తెలుగు కవుల నివాళులందుకొన్న కవి శ్రీగురజాడ అప్పారావు గారు. వీరి కవితా వ్యక్తిత్వం గురించి తెలుసుకునే ముందు క్లుప్తంగా వీరి జీవిత చరిత్ర. యలమంచిలి తాలూకా రాయవరంలో 1862వ సంవత్సరం సెప్టెంబరు 21న మాతామహుల ఇంట్లో జన్మించారు. తండ్రి శ్రీ రామదాసు, తల్లి శ్రీమతి కౌశలమ్మ. చీపురుపల్లి లోనూ, విజయనగరంలోను విద్యాభ్యాసం. 1882 లో cook అనే ఇంగ్లీషు పదాన్ని మొట్టమొదట ప్రచురించారు. తర్వాత సారంగధర ఇంగ్లీషు పద్యకావ్యం. 1886 లో బి.ఎ. పట్టా పొంది రూ. 25ల జీతం మీద విజయనగరం రాజావారి స్కూల్లో అధ్యాపకులుగా చేరారు. ఒక సంవత్సరం తర్వాత డిప్యూటీ కలక్టరుగారి కార్యాలయంలో హెడ్‌క్లర్కుగా చేరి మళ్ళీ 1887లో రాజావారి కళాశాలలో రూ. 100ల జీతం మీద లెక్చరర్‌గా చేరారు. ఇదే సమయంలో విజయనగరం మహారాజు ఆనంద గజపతి రాజు మిత్రుత్వం ఏర్పడి జీవితకాలం అంతా సాగింది. 1892లో మొదటిసారిగా 'కన్యాశుల్కం' ప్రదర్శింపబడింది. పుస్తక రూపంలో 1897 ప్రచురింపబడింది. ఇంతలో వీరు కాలేజి ఉద్యోగం వదిలి సంస్థాన శాసన పరిశోధకులుగా చేరారు. 1906 నుంచి వ్యావహారిక భాషోద్యమనానికి నాంది. కొండుభట్టీయం, నీలగిరి పాటలు ప్రచురించిన తర్వాత కన్యాశుల్కం ద్వితీయ ముద్రణం జరిగింది. 1910నుంచి తెలుగులో కవితలు రచించారు. బిల్హణీయం, లవణరాజు కల. 1911 మద్రాసు విశ్వవిద్యాలయంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ మెంబరుగా నియుక్తులైనారు. 1912లో కన్యక, 1913లో సుభద్ర వెలువడ్డాయి. ఇదేసమయంలో అనగా 1911లో ఆంధ్ర సాహిత్య పరిషత్తును స్థాపించారు. 1914లో కళాశాలలో వాడుక భాష ప్రతిపాదనను మద్రాసు విశ్వవిద్యాలయం తిరస్కరించినందుకు నిరసనగా 'అసమ్మతి పత్రం' రచించారు. విశ్వవిద్యాలయం వారు దీనిని తిరస్కరిస్తే వావిళ్ళవారు ప్రచురించడం జరిగింది. 1914లోనే పదవీ విరమణ చేశారు. 1915 నుంచి అనారోగ్యంతో బాధపడి నవంబరు 30న కాలధర్మం చెందారు. ఈ మధ్యనే విశాలాంధ్ర పబ్లిషింగ్ వారు వీరి రచనలన్నీటినీ సంపుటాలుగా ప్రచురించారు 'గురజాడ రచనలు' అన్న శీర్షికతో. బిల్హణీయం, కొండుభట్టీయం (1991), వ్యాసాల సంకలనం (1991), అసమ్మతి పత్రం (1993), కథానికలు (1995) కవితల సంపుటం (1995), అనే పుస్తకాలు వెలువడ్డాయి. ఇది ఆంధ్రులకి మహోపకారం అని చెప్పవచ్చును.

'కవితల సంపుటం'లో వారి కవితలన్నీ క్రోడీకరింప బడ్డాయి. గురజాడ అంటే తెలుగువారికి గుర్తు వచ్చేవి రెండు ముఖ్యమైన విషయాలు – వ్యవహారిక భాషోద్యమం, కన్యాశుల్కం, బాల్యవివాహాలు తదాది సాంఘిక దురాచారాల పట్ల ఖండన. ముత్యాలసరములు, కన్యక, పూర్ణమ్మ, లవణరాజు కల మొదలైనవి కథాత్మకమైన కవితలు.

గుత్తునా ముత్యాల సరములు
కూర్చుకొని తేటైన మాటలు
క్రొత్తపాతల మేలుకలయిక
క్రొమ్మెరుంగులు చిమ్మగా

అని మొదలెట్టి అచ్చతెలుగు క్రొత్తపాతలను మేళవిస్తూ మూఢాచారాలని ఖండిస్తూ గానం చేస్తారు. ధూమకేతువు రాక (కామెట్) అపశకునంగా భావించే సమాజాన్ని హేళన చేస్తూ

దూర బంధువు ఇతడు భూమికి
దారిబోవుచు చూడవచ్చును
డెబ్బదెనుబది యేండ్ల కొకపరి
నరుల కన్నుల పండవై!

అని గానం చేస్తారు. ఇందులోనే

మతములన్నియు మాసిపోవును
జ్ఞానమొక్కటె నిలచి వెలుగును,
అంత స్వర్గ సుఖములన్నవి
అవని విలసిల్లును

అనే ఆశాభావాన్ని వెలిబుచ్చుతారు.

'లవణరాజు కల'లో వర్ణ ధర్మాలని విమర్శిస్తూ,

మంచిచెడ్డలు మనుజులందున
యెంచిచూడగ రెండే కులములు
మంచి అన్నది మాల అయితే
మాలనే అగుదున్

అని ధిక్కారం చేస్తారు. 'పూర్ణమ్మ'లో కాసు కాసించి తండ్రి ముసలివానికిచ్చి వివాహం చేస్తే,

నలుగురుకూర్చుని నవ్వే వేళల
నాపేరొకపరి తలవండి
మీమీ కన్న బిడ్డలకొకతెకు
ప్రేమగ నాపేరివ్వండి!

అని హృదయవిదారకంగా రోదించిన పుత్తడి బొమ్మ పూర్ణమ్మ నాటికీ నేటికీ తెలుగువారి హృదయంలో చెరగని ముద్రవేసింది. వీరి కవితలలో తర్వాత చెప్పుకో దగ్గవి దేశభక్తి గేయాలు.

దేశమును ప్రేమించుమన్నా
మంచి అన్నది పెంచుమన్నా
................
ఈసురోమని మనుష్యులుంటే
దేశమేగతి బాగు పడునోయ్

అంటూ...

దేశాభిమానం నాకు కద్దని
వట్టి గొప్పలు చెప్పుకోకోయ్!
పూని యేదైనాను ఒక మేల్
చేసి జనులకు చూపవోయ్

అని హితోపదేశం చేస్తారు.

దేశమంటే మట్టి కాదోయ్
దేశమంటే మనుష్యులోయ్!

అని సాగిన వీరి పాట ఆరోజుల్లో బహుళ ప్రచారం పొందింది. దీనికి ప్రముఖ వయొలిన్ విద్వాంసులు శ్రీద్వారం వెంకటస్వామి నాయుడుగారు స్వర కల్పన చేశారు. 'దించు లంగరు', 'లంగరెత్తుము' ఈ నాటి కాంగ్రెస్ సభలనవహేళన చేస్తూ 'స్వామివేదం' అనీ, 'నీలగిరి పాటలు' రచించారు. ఇవే కాకుండా సంప్రదాయ కవితలు కూడ కొన్ని రాశారు. 'సుభద్ర', 'సత్యవతి శతకము', 'పుష్పలావికలు' ముఖ్యమైనవి. చాలామందికి తెలియని విషయం ఒకటున్నది. గురజాడవారు 'Sarangadhara', 'The emeralds' తదాది కొన్ని ఆంగ్ల కవితల్ని కూడా రచించారు. వీటినే తెలుగులో కూడా తర్వాత రచించారు.

గురజాడవారి రచనలలో తర్వాత చెప్పుకోదగ్గవి వీరి నాటకాలు. పేరెన్నిక గన్న నాటిక 'కన్యాశుల్కం'. ఆ రోజుల్లో ప్రతి ఊళ్ళోను ప్రదర్శింపబడి, తర్వాత సినిమాగా కూడ వచ్చి బహుళ ప్రచారం పొందిన నాటిక ఇది. వితంతు వివాహం, వేశ్యా వివాహం తదాది ఎన్నో సాంఘిక సమస్యలు ఇందులో చర్చించ బడ్డాయి. ఇవే విషయాలమీద రాజమండ్రి నుంచి కందుకూరి వీరేశలింగంగారు గర్జిస్తే, విజయనగరం నుంచి గురజాడవారి కలం కదనతాండవం చేసింది. మధురవాణి, గిరీశం, రామప్పంతులు అప్పటికీ, ఇప్పటికీ కూడ తెలుగువారి హృదయంలో శాశ్వతంగా నిలచిపోయారు. 'బిల్హణీయం' అనే మరో నాటికలో బిల్హణుడనే కాశ్మీర పండితునికి కర్ణ మహారాజు దర్బారులో లభించిన గుర్తింపు, అది సహింపలేని రాజాస్థాన కవుల, పండితుల, మంత్రుల ఈర్ష్యా అసూయలు, కుట్రలు, ఆ మహాకవిని దేశంనుంచి తరమడానికి చేసిన ప్రయత్నాలు అన్నీ మానవ నైజం పట్ల గురజాడవారి అవగాహనని అద్దం పడతాయి. 'కొండుభట్టీయం' వీరి మరో నాటకం. వితంతు వివాహం, వేశ్యా వివాహం ఇందులో కూడా వున్నాయి. పార్వతి, మంజువాణి, రత్నాంగి, కొండుభట్టు,అక్కాబత్తుడు, వెంకన్న తదాది పాత్రల ద్వారా ఎన్నో సమకాలీన సాంఘిక సమస్యల మీద తన అభిప్రాయాలు వెల్లడిస్తారు. ఆంగ్ల భాషలో విద్యా బోధన, బ్రాహ్మణ జాతి పతనం, వీరి కాపీన హాస్యంతో చెప్పినట్లే చెప్పి విషాదాన్ని కలిగిస్తారు.

వీరి వ్యాసాలు చాలామట్టుకు భాష వికాసం మీదే వున్నాయి. వ్యవహారిక భాషావాదులు, గ్రాంధిక భాషావాదులు, ఆంధ్ర సాహిత్య పరిషత్తు, విద్యావిషయిక సమస్యలు, ఆంగ్ల భాషలో విద్యా బోధన, ప్రాచీన నవీన కవిత్వాలు, వీటి తత్త్వము, సమకాలీన నాటక రంగము, ప్రదర్శనలలో అవకతవకలు, అవగాహన లోపాలు, తదితర ఎన్నో విషయాలమీద వీరు చక్కని శైలిలో విస్తారంగా వ్యాసాలు రచించారు. గిడుగు రామమూర్తి పంతులుగారితో కలిసి వ్యవహారిక భాషోద్యమానాన్ని వారు నడిపించిన తీరు తెన్నులు జాతి ఈనాటికీ గర్వంతో తలుచుకునే విధంగా ఉంది. ఆ రోజుల్లో సంప్రదాయ వాదులు గ్రాంధిక భాష ప్రాముఖ్యం తెలుగు పాఠ్య పుస్తకాల నుంచి తొలగించ రాదని ప్రతి వూళ్ళో, ప్రతి జిల్లాలో మీటింగులు పెట్టి, ఉద్యమాలు లేపి శిగపట్ల దాకా వెళ్ళినా, చెక్కు చెదరని ధైర్యంతో, వ్యావహారిక భాష వాడుక భాష తెలుగు పాఠ్య పుస్తకాలలో వచ్చి విద్యార్థులు ఆ భాషలో పరీక్షలు రాయగలిగిన నాడే భాష జీవ చైతన్యాన్ని పుంజుకుని, నాగరికతా వికాసానికి తోడ్పడుతుందని లేకుంటే తెలుగు మృత భాష అవడం తథ్యమన్ని వేనోళ్ళ చాటి చెపుతూ, ఎవరినీ వ్యక్తిగతంగా దూషించక పరుషంగా మాట్లాడక కేవలం భాషకు సందేశం కోసం శ్రమించిన మహావ్యక్తి, మహా కవి. వీరికి అండగా గిడుగు రామమూర్తి, జె.ఎ. ఏట్స్, పి.టి. శ్రీనివాస అయ్యంగార్, కిళాంబి రామానుజాచార్యులు, సెట్టి లక్ష్మీనరసింహం తదాదులు ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. సంప్రదాయ వాదులలో శ్రీవేదం వెంకటరాయశాస్త్రి, వావిలకొలను సుబ్బారావు, పిఠాపురం జమిందారు సూర్యారావు బహద్దూర్, కొక్కొండ వెంకటరత్నం వంటి ఉద్దండులుండేవారు. కందుకూరి వీరేశలింగంగారు మొదట్లో గ్రాంధిక భాషోద్యమాన్ని సమర్ధించినా, తర్వాత వ్యవహారిక భాషనే సమర్థించారు.

చివరగా గురజాడవారి కథానికల గురించి 'మీ పేరేమిటి?', 'దిద్దుబాటు', 'మెటిల్డా', 'సంస్కర్త హృదయం', 'మతము–విమతము', అనే కథలు, 'సౌదామిని' అనే స్థూల నవలను రచించారు. 'దేముడు చేసిన మనుష్యుల్లారా మనుషులు చేసిన దేముళ్ళారా, మీ పేరేమిటి?' అనే ప్రశ్నతో శైవ, వైష్ణవ మతాల మధ్య జరిగే వివాదాలు, పోటీలు, మోసాలు చూపిస్తారు. నాటకీయంగా సాగిన ఈ కథలో దొంగ భక్తులు, మోసగాళ్ళు పాత్రలు. పేరు స్థాయి నిజాయితీ అందరికీ కనువిప్పు కలిగిస్తుంది. 'దిద్దుబాటు'లో వేశ్యావ్యామోహంలో పడిన భర్తకి ఒక భార్య బుద్ధి చెప్పిన విధానం చాల రసవత్తరంగా వుంటుంది. ఆ రోజుల్లో పైకులాల్లో వేశ్యా సంపర్కం ఒక గొప్ప విషయం క్రింద పరిగణింప బడేది. 'మతము–విమతము' కూడా రెండు ముఠాల మధ్య, రెండు మతాల మధ్య సంఘర్షణ ప్రబలంగా కనిపిస్తాయి. 'సంస్కర్త హృదయం', 'సౌదామిని' మొదట ఆంగ్లంలో రాసి తర్వాత తెనుగులో తర్జుమా చేశారని అంటారు. 'సౌదామిని' వీరి అసంపూర్ణ నవల. వంటింటి చాకిరీకి అంకితమైన స్త్రీలపై గురజాడవారి సానుభూతి, స్త్రీలు ఆత్మరక్షణకి కత్తిసాము నేర్చుకోమని చెప్పటం తదాది విషయాలు గురజాడవారు యుగకర్తగానే కాక ద్రష్టగా తన కాలం కంటే ఎంతో ముందడుగు వేసిన రచయితగా దర్శనమిస్తారు.

వీరి కాంస్య విగ్రహాన్ని విశాఖపట్నంలో ఆవిష్కరిస్తూ ఆనాటి కలక్టరు శ్రీ ఎస్.ఎన్. ఆచంట 'ఈ మహాకవి వున్నన్నినాళ్ళు వారి పాదాల దగ్గర నా పేరు వుంటుంది, అది చాలు' అన్నప్పుడు గురజాడవారి ముద్ర వారి అడుగుజాడ ఎలాంటి తెలుగు జాడో స్పష్టం చేసింది. ఆధునిక ఆంధ్ర యుగకర్త, జాతి పదే పదే తలుచుకోవాల్సిన మహా మనీషి శ్రీగురజాడ అప్పారావు గారు..........................☆

## A Prominent Telugu Honored



The Organizing Committee of the 7th Cyprus Conference on New Methods in Drug Research recently honored our life member Dr. Sambasiva Rao Rapaka for his Distinguished Service in Drug Abuse Research. Dr. Rapaka is the Chief of Basic Neurobiology & Biological Systems Research Branch of the National Insitute on Drug Abuse, National Institutes of Health, Bethesda, MD.

Dr Rao Rapaka was presented ***The Outstanding Leadership Award*** for establlishing and promoting new areas of research in ***Medicinal Chemistry and Neuroscience*** related drug abuse.

TFAS congratulates Dr. Rapaka and wish him very best for contiued successes!

# తలవంపులు అనే సిగ్గు కథ!

– పెయ్యేటి రామలక్ష్మి



తెలుగు కళాసమితి న్యూజెర్సీ కథ

ఆ అమ్మాయీ, ఆ అమ్మాయి తల్లిదండ్రుల పేర్లతో పని లేదు. భారతదేశంలో ఏ మూల చూసినా వాళ్ళు కనిపిస్తారు.

ఆ అమ్మాయికి యుక్త వయస్సొచ్చిందని వేరే చెప్పక్కర్లేదు. వయస్సుతోపాటు అమ్మాయిల్లో కొట్టొచ్చేటట్టు కనిపించే మార్పులు ఆ అమ్మాయిలోనూ చోటుచేసుకున్నాయి. ఆ అమ్మాయి యువతి అయింది. ఆ యువతిని చూస్తున్న యువకులు వెర్రెత్తిపోతున్నారు. సరే! యువతులకు సహజంగా కలిగే ఆశలూ... కోర్కెలూ ఆమెకూ వున్నాయి. ఒక పెద్ద ఉద్యోగి తన భర్త కావాలనీ, తననెంతో అపురూపంగా చూసుకోవాలనీ ఆమె మనస్సు తహతహలాడుతోంది.

ఇప్పుడా యువతిదో అరుదైన రాజ్యం. కలల రాజ్యం.

ఆ కలల్లో ఆమె ఒక రాణి. కాబోయే భర్త ఒక రాజు!! కాబోయే భర్తా... రాబోయే చిన్ని సంసారం ... ఆమె కనే కలల్లో ఎప్పుడూ వుంటున్నాయి.

ఇక ఆ అమ్మాయి తల్లి: కూతుర్ని చూసి మురిసిపోవటల్లేదు. 'గుండెల మీది కుంపటిని ఎలా వదిలించుకోవాలా?' అని చూస్తోంది. ఈ కూతుర్నొదిలించుకుంటే... మరో కూతురు... ఆపై... మరో కూతురు. మొత్తం ముగ్గురు కూతుళ్లు!! మగపిల్లాడ్ని కనాలనే కలలు కల్లలు కాగా, చివరికి ముగ్గురమ్మాయిల్ని కని ఫుల్‌స్టాప్ పెట్టింది.

ఆ తల్లి...అనుకుంది! – 'లాభం లేదు. కూతురు పెళ్ళి చేసెయ్యాలి. ఏ వయస్సుకు తగ్గ ముచ్చట ఆ వయస్సులో జరగాలి. తనకైతే... ఈ వయస్సుకే ఇద్దరాడపిల్లలు పుట్టేశారు. పూర్వం రోజులు కావు. మన దేశం కట్టుబాట్లు మన మెడలకి గుదిబండలయ్యాయి! ప్రేమ వివాహాలు చాలా అరుదుగా జరుగుతాయి. డేటింగ్ సిస్టమ్ గానీ, ఎవరికి వారు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే పద్ధతిగానీ మన దేశానికింకా రాలేదు. ఏ పనికి పూనుకున్నా ఆడవాళ్ళనే తప్పు పట్టి దేశ సంస్కృతీ... సంప్రదాయం మంటగలుపుతున్నారంటారు. కుల మతాల అడ్డుగోడలు మరింత పెరిగాయి. వాటిలో శాఖోపశాఖలు! వాటి మధ్యే వివాహాలు!! ఇంక ప్రేమ ఎక్కడ చస్తుంది? డబ్బుతో ప్రేమల్ని కొలుస్తారు. విలువల్ని కాపాడుకుంటారు. పెళ్ళి చేసుకున్నా మగాడు భార్యని కాదు ప్రేమించేది. ఆమె తెచ్చే కట్నాన్ని ప్రేమిస్తారు. నేడు ఆడపిల్లల పెళ్ళిళ్ళు సామాన్యులకు గగనకుసుమాలు!!

తన యుక్తవయసులో తననీ ఓ మగపురుగు ప్రేమించానంది. తను తెలివిగా 'పెళ్ళి'... అంది! అంతే... కులమతాలూ, కట్న ప్రసక్తులూ లేవనెత్తి ఆ మగపురుగు జారుకుంది. ఇప్పటి కాలం పిల్లలకి ఆపాటి తెలివితేటలుంటాయా?... ఏమో?! పొరబాటున తన కూతురు కాలుజారితే?!...

... ఇంక ఆలోచించలేకపోయిందా తల్లి. భర్తని రోజూ కూతురికి సంబంధాలు వెతకమని వేధించింది.

పాపం! ఆ కూతుర్ని కన్న తండ్రో మధ్య తరగతి కుటుంబీకుడు. చిన్న వయసులోనే చదువుకు స్వస్తి చెప్పి ఇంటి బరువు బాధ్యతల్ని తలకెత్తుకుందుకు ఉద్యోగంలో చేరిపోయాడు. చాలాకాలం తండ్రికి చేదోడుగా వుండి, తోబుట్టువుల్ని చదివించి పెళ్ళిళ్ళు జరిపించాడు. తల్లిదండ్రుల బాధ్యతలూ అప్పులూ తీరేసరికి అతని కూతుళ్లు పెద్దవాళ్లైకూచున్నారు. అతని జీతం ఇంటి ఖర్చులకి సరిపోదు. ఏదో కూతుళ్లని చదివిస్తున్నాడు. 'బి.పి., సుగర్' వ్యాధులు అతనికి తాతలనాటి ఆస్తులుగా సంక్రమించాయి. అతనొక్కడే సంపాదనాపరుడా ఇంటికి. అతను కాస్తా గుటుక్కుమంటే ఆ ఇల్లు రోడ్డున పడుతుంది.

అందుకే ఆ తండ్రి కూతురు పెళ్ళిచెయ్యడానికి అప్పో సప్పో చెయ్యాలని నిర్ణయించుకున్నాడు. ఊరూరూ ముష్టివాడి. కన్నా హీనంగా, ఎక్కే గుమ్మం దిగే గుమ్మంగా కూతురి వరాన్వేషణలో తిరగడం సాగించాడు.

ఆ తండ్రి ఏడ్చేశాడు – 'హోరి దేవుడోయ్?! నా కూతురుకి భర్తెక్కడున్నాడో చూపించరా! చూపించు!! అసలు ,ఈ లోకంలో నా కూతురుకు భర్తని పుట్టించావా? లేదా?! పుట్టిస్తే... వేగిరం నాకు చూపించెయ్యి. నేను తిరగలేను, అని.

చివరికి... ఆ... 'దే-వు - డు -' గాడు, ఆ తండ్రి మొరాలకించి కరుణించాడు.

పాతిక వేల కట్నంతో కూతుర్నింట్లోంచి బైటకి గెంటేశాడా తండ్రి!

పెళ్ళికొడుకు కాళ్లు పోలియో వ్యాధితో జబ్బుపడినా ప్రభుత్వంవారిచ్చిన చిన్న గుమాస్తాగిరీ వుంది అతనికి. అది చాలును తన కూతుర్ని పోషించడానికి అనుకున్నాడా తండ్రి. అంతా తన కూతురు అదృష్టమనీ, గత జన్మ సుకృతమనీ ఆ తండ్రి పొంగిపోయాడు.

# వాహిని

--దూసి ధర్మారావు, Srikakulam, AP

చం: రయవిచల త్తురంగమ తరంగములన్, మదనాగ నక్ర సం
చయముల, సంచలచ్చటుల సైనిక మత్స్యములన్, భయంకరం
బయి యదువృష్ణి భోజ కుకురాంధక వాహినియన్ గలంగె, ని
ర్దయతర రోషమారుత నితాంత సమీరితమై, క్షణంబునన్

నన్నయగారి పేరు చెప్పగానే ప్రసన్న మధురమైన కథ గుర్తుకొస్తుంది. కథను తన సహజ సుందరమైన శైలి తోనే సరళంగా చెబుతూ, అక్కడక్కడా మెరుపు తీగల్లాంటి పదాలు పద్యాలు పొదిగి కథా మార్గాన్ని ఒక్క వెలుగు వెలిగిస్తారు. అది ఆయన రచనా శిల్పంలోని విశిష్టత.

మహాభారత కథలో ధర్మరాజు రాజసూయ యాగం చేస్తాడు. 'అఖిల లోక పూజ్యున్ అచ్యుత పూజింపు మధిప! అదియె చూపె యజ్ఞ ఫలము' అని భీష్ముడు ధర్మరాజుకు సలహా ఇస్తాడు.

'సహదేవోపనీతమైన అర్ఘ్యము అర్హణీయుండైన వాసుదేవు నకు ధర్మతనయుండిచ్చిన, శిశుపాలుండు పాలంభన పరుండై, అధోక్షజుని' ఆక్షేపిస్తాడు. 'అర్ఘ్యం అచ్యుతునకు ఇచ్చితిమి. దీనికి ఇందు ఒడంబడము అని దుర్జనత్వమున పలికెడు వీరుల మస్తకముపైనిడియెద' అంటూ నిండు సభలో సహదేవుడు పాదం ఎత్తుతాడు. అంతలో శిశుపాలుని సేనాపతి సునీథుండు అతిరోష పరుష వచనుండగుచు, స్వపక్ష క్షత్రియులను ఒక్కంతన్ చేర్చుకొని, శిశుపాలుని అనుమతితో యుద్ధ సన్నద్ధుడవుతాడు. ఇది హటాత్పరిణామం. ఈ సందర్భంలో నన్నయగారు పై పద్యాన్ని ఎలా మెరిపించి కథామార్గాన్ని వెలిగించారో పరిశీలిద్దాం.

'వాహిని' అనే పదానికి, 'సైన్యమూ', 'ప్రవాహమూ' అనే రెండు అర్థాలు మనకు స్ఫురించిన వెంటనే పద్యంలో పొదిగిన మెరుపు తళుక్కుమంటుంది. యదు, వృష్ణి, భోజ, కుకుర, అంధక రాజుల మహాసైన్యాన్ని, మహా ప్రవాహంలో ఆరోపించి చెప్పడానికి, రెండు అర్థాలూ కలిగిన 'వాహిని' పద ప్రయోగం అమోఘమైనది.

ఇప్పుడు మిగతా రూపకాల లోని సొగసు ఔచిత్యం పరిశీలిస్తే పద్యంలో నిక్షిప్తమైన భవౌన్నత్యం, పద ప్రయోగ చాతుర్యం అద్భుతం అనిపిస్తాయి. 'తురంగ తరంగాలు' అంటే 'గుర్రాల కెరటాలు'. వరదలొచ్చి, నదులు పొంగి, బురదరంగులో నీరు కెర్లుతూ, ఉవ్వెత్తున లేచి పడుతున్నప్పుడు, పెద్ద పెద్ద కెరటాలను తీరంనుంచి పరిశీలిస్తే ఈ రూపకం ఎంత ఔచితీమంతమో అవగతం అవుతుంది. ముందున్న 'రయ విచలత్' అనే విశేషణం రూపకానికి మెరుపంత వేగాన్ని సంతరించింది.

'మద నాగ నక్ర సంచయాలు' అంటే 'మదించిన ఏనుగుల మొసళ్ళు'. నేలమీద అసాధారణ బలం కల జంతువు ఏనుగు. నీటిలో అంతే బలం కలది మొసలి. 'మదించిన' విశేషణంతో ఆరెండింటినీ ఒకే రూపకంలో బిగించి చూపడం ఎంతసొగసు!

మూడవ రూపకం 'సంచలత్ చటుల సైనిక మత్స్యములన్' అని ప్రవాహంలోని చేపల చలనాన్ని, సైన్యంలోని సైనికుల సంచలనంలో ఆరోపించడం. చలనంలోని సహజత్వాన్ని 'సంచలత్ చటుల' అనే విశేషణంతో బంధించి చూపడం గొప్ప దృశ్యం. అంటే సైన్యం పరంగా వర్ణించబడినవి తురంగాలూ, మదనాగాలూ, సైనికులూనూ. ప్రవాహపరంగా వర్ణించబడినవి తరంగాలూ, నక్రసంచయాలూ, మత్స్యాలూనూ. 'రయవిచలత్', 'సంచలత్' విశేషణాలు ప్రయోగించి, వాహిని యొక్క గమన వేగాన్ని స్ఫురింప చేసి కదలి సాగుతున్న సైన్యాన్నీ, సంచలనాన్నీ చక్కని చలన చిత్రంగా పై పద్యంలో నన్నయగారు చూపించారు.

సైన్యం సమీరితం కావడానికి 'నిర్దయతర రోషం' కారణం. ప్రవాహం సమీరితం కావడానికి 'మారుతం' కారణం. అందుకే ఈ వాహిని సమీరితం కావడానికి 'నిర్దయతర రోషమారుతం' కారణం. ఈ సమీరితం కావడం హటాత్తుగా జరిగింది అని చెప్పడానికి 'క్షణంబునన్' అనే మాటను పద్యం చివరలో మెరిపించి, సన్నివేశంలోని తీవ్రతను, తొందరను, ధ్వనింప చేయడం జరిగింది. అసలు ఈ పద్యాన్ని 'రయవిచలత్' అని ఎత్తుకోవడం లోనే ఏదో పెనుగాలి వీస్తున్నట్టుగా, హటాత్సంఘటన జరగబోతున్నట్టుగా అనిపిస్తుంది. అది నన్నయ శైలీ రమ్యత.

సంక్షిప్తతలో సమగ్రత సాధించడం నన్నయగారి మరో గొప్పతనం. ఒక్క పద్యంలోనే వాతావరణంలోని తీవ్రతనంతటినీ ధ్వనింపచేసి, 'అట్టి సకల క్షత్రియ క్షోభంబు చూచి' అని మళ్ళీ కథలో మనల్ని ప్రవేశ పెడతారు.

తరువాత చాలాకాలానికి వచ్చిన 'వసుచరిత్ర', 'విజయవిలాసం' లోని శ్లేష వైచిత్రిని చూసి ఆశ్చర్యపోయే తెలుగువారికి, ఆ అందాలకు ఆధారాలు ఆదికవిగారే అందించారంటే ఇంకెంతో అద్భుతం అనిపిస్తుంది. ఇలాంటి మనోజ్ఞమైన పద్యాలు వ్రాసిన నన్నయగారు తెలుగువారికి ఆరాధ్యమై, ఆంధ్ర సాహిత్య సుందర సౌధ నిర్మాణంలోని అందాలను, పునాదులు వేయడంలోనే సాధించారనడం అతిశయోక్తి కాదు.

కృష్ణశాస్త్రిగారు చెప్పినట్టు 'నన్నయగారి కవిత ఒకసారి జానపదంలో భాగీరథి లాగ ప్రవహిస్తుంది. ఒకసారి హస్తినాపుర రాజవీధిలో మత్తమాతంగం లాగా నడుస్తుంది.'

ఆంగ్ల కవులలో 'మిల్టన్'లాగా తెలుగు కవులలో నన్నయగారిది మహాకావ్యం ఆలపించే ఆర్గాన్ వాయిస్. అంతే కాదు. ఏదో అపూర్వ శక్తిచే ప్రేరేపించబడిన వాణి ఆయనది.

మనం చూసే మామూలు దృశ్యాలను మించిన దృశ్యాలు మహాకవులకు సాక్షాత్కరిస్తాయి. అలాంటి ఒక దృశ్యాన్ని పై పద్యంలో మనకు సాక్షాత్కరింప చేయడానికి నన్నయ ఎక్కడెక్కడి మాటలో ఏరితెచ్చి, చిత్ర చిత్రాలుగా నడిపించి కృతకృత్యుడైన మహాకవి.............................................. ******

---

**Obituary:** We sadly note the passing away of ***Dr. K. Satyanarayana Murthy***, 80 years old, father of Dr. K.S. Murthy, (Life Member of TFAS) on December 28, 1996 due to heart failure in Chennai, India. He was one of the first batch of Ph.D.'s from the Chemistry Department, Andhra University, Waltair, having received his doctorate under the late Prof. T.R. Seshadri in 1942. He placed great empahsis on education, particularly women's education throughout his life. May his soul rest in peace!

మీా యింటిపై ఋణాలను తగ్గించవలెనన్నా , మీా వసతిసౌకర్యాలను ఉచితంగా చర్చించదలచుకున్నా

